జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి మంగళవారం 21 జూలై 2026 సంపుటి : 14 సంచిక : 291 పేజీలు : 8 వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: పుష్యమి కార్తె సూర్యోదయం: 5:36 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 11:52 । చంద్రాస్తమయం: 11:44 తిథి: శుద్ధ సప్తమి ఉ. 7:04 వరకు, తదుపరి అష్టమి నక్షత్రం: చిత్త రా. 12:08 వరకు, తదుపరి స్వాతి యోగం: సిద్ధం రా. 10:28 వరకు, తదుపరి సాధ్యంకరణం: వణిజ ఉ. 7:04 వరకు, తదుపరి భద్ర రా. 7:18 వరకు, తదుపరి బవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఇంకా భారీగానే తొలగింపు?



సర్ ప్రక్రియలో 'అన్‌కలెక్టబుల్'గా గుర్తించిన అధికారులు

జాబితాలో మృతులు, వలసలు, డూప్లికేట్ నమోదులు

ఓటరు జాబితా నుంచి తొలగింపు దిశగా చర్యలు



హైదరాబాద్

రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియలో 13.34 లక్షలకు పైగా ఎన్యూమరేషన్ ఫారాలు 'అన్‌కలెక్టబుల్'(సేకరించలేనివి)గా అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో ఇవి 3.95 శాతం. మృతులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారు, డూప్లికేట్ నమోదులు, గుర్తించలేని ఓటర్లు వీరిలో ఉన్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం మొత్తం 13,34,831 మంది ఓటర్లు ఈ అన్ కలెక్టబుల్ (బీఎల్‌ఓలు పంపిణీ చేసిన తర్వాత తిరిగి సేకరించలేని పత్రాలు) జాబితాలో ఉండగా.. వీరిలో 4,64,212 మంది (1.37 శాతం) మృతి చెందారు. అలాగే 6,39,553 మంది (1.89 శాతం)ని శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, చిరునామా మారిన వారు లేదా అందుబాటులో లేనివారిగా గుర్తించారు. మరో 1,73,115 మంది (0.51 శాతం) డూప్లికేట్ నమోదుల కింద ఉండగా, 53,324 మంది (0.16 శాతం) ఓటర్ల ఆచూకీ లభించలేదు. వీరుకాక మరో 4,677 మంది (0.01 శాతం) 'ఇతరులు'విభాగంలో ఉన్నారు. ఎన్నికల విభాగం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బూత్ స్థాయి అధికారి (బీఎల్‌ఓ) విచారణలో ఓటరు మరణించినట్లు తేలితే మృతుల కేటగిరీలో నమోదు చేస్తున్నారు. శాశ్వతంగా వేరే ప్రాంతానికి వెళ్లిపోయినట్లు స్థానిక విచారణలో తేలితే 'పరి?మనెంట్‌గా షిఫ్ట్'అయినవారుగా గుర్తిస్తున్నారు. ఒకే వ్యక్తి రెండుచోట్ల ఓటరుగా నమోదై ఉంటే, సదరు ఓటరు ఎంపిక చేసుకున్న చోట జాబితాలో ఉంచి, రెండో దాన్ని 'డూప్లికేట్'గా పేర్కొంటున్నారు. ఫారాలు తీసుకోవడానికి నిరాకరించిన వారు లేదా తిరిగి సమర్పించబోమని చెబుతున్న వారి పేర్లను 'ఇతరులు'కేటగిరీలో చేర్చుతున్నారు. ఈ కేటగిరీల్లో ఉన్న ఓటర్ల పేర్లను ఆగస్టు 10న విడుదల చేయనున్న ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న ధ్రువీకరణ ప్రక్రియలో అర్హత నిరూపించుకునే వారి పేర్లను తొలగించబోరని వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేయడానికి ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు గడువును పొడిగించడం తెలిసిందే. ఈ సదుపాయాన్ని వినియోగించుకుని అందుబాటులో లేని ఓటర్లను గుర్తించి, అర్హులైన వారెవరూ జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత గణాంకాల్లో హెచ్చుతగ్గులకు అవకాశముంది. ఇప్పటివరకు రాష్ట్రంలోని మొత్తం 3,38,26,448 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. అందులో 2,25,25,055 (మొత్తం ఫారాల్లో దాదాపు 66.59 శాతం) ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని పేర్కొన్నారు.

అధికార వర్గాల సమాచారం మేరకు వివరాలిలా ఉండగా.. తొలగించే ఓటర్ల సంఖ్య ఇంకా భారీగా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. అందులోనూ నగరవాసులే సింహభాగం ఉంటారని అంటున్నారు. అందుకు కారణం నగరంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ కొందరికి ఓట్లుండటం.. ఇక్కడ ఉంటున్నప్పటికీ, సొంత జిల్లాలో ఓటరుగా నమోదుకు ప్రాధాన్యతనిస్తుండటం తదితరాలు ఇందుకు కారణాలుగా చెబుతున్నారు. కాగా ముసాయిదా జాబితా తర్వాత ఎన్ని ఓట్లు తగ్గుతాయో స్పష్టం కానుంది.



# రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం చాలా దారుణం

రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

రైతులు భూములు కోల్పోతే వారికి జీవన ఉపాధి ఏంటి

రైతులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పోరాటం ఆగదు



# నవల్గా సర్వేనెంబర్ 257లో జోరుగా ఎర్ర మట్టి తవ్వకాలు

-అసైన్డ్ భూములతో పాటు రైతు పొలంలో అక్రమ తవ్వకాలు

-లక్ష్మీనారాయణపూర్ టు మైల్వార్ హైవే రోడ్డుకు పనులకు

-అసైన్డ్ భూమి గుట్టను తవ్వేస్తున్నారని స్థానికుల ఆరోపణలు

-భారీగా గుంతలు ఏర్పడిన కన్నెత్తి చూడని అధికారులు

-చర్యలు కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేసిన రైతు బాలకృష్ణ



# సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు సమన్వయమే కీలకం

సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోల్కొండ రిసార్ట్‌లో బోర్డర్ క్రైమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్,ఐపీఎస్ అధ్యక్షత వహించగా, హైదరాబాద్, ఫ్యూచర్ సిటీ, సంగారెడ్డి, మెదక్, తదితర సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ...సరిహద్దు ప్రాంతాల్లో జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసు శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన సమాచార మార్పిడి, సంయుక్త కార్యాచరణ అత్యంత కీలకమని అన్నారు



# ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలి

జే. ఏ.సి కన్వీనర్ శివరాత్రి యాదగిరి



**కుత్బుల్లాపూర్ జూలై 20(ప్రజా జ్యోతి )** ప్రభుత్వం చేపట్టిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల సదస్సులో పాల్గొన్న జగద్గిరిగుట్ట జేఏసీ కన్వీనర్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ కేసులు ఉన్నా లేకున్నా ఉద్యమంలో పూర్తిస్థాయిలో పాల్గొన్న ఉద్యమకారులను స్థానిక జేఏసీ కన్వీనర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి 250 గజాల స్థలాన్ని,ఆరోగ్య బీమా,వారి పిల్లల చదువులకు రాయితీ,ఇస్తూ ప్రభుత్వం ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ సదస్సులో ఉద్యమకారులు జేఏసీ సభ్యులు డప్పు రామస్వామి,ప్రవీణ్ లు జగద్గిరిగుట్ట జేఏసీ తరపున తదితరులు పాల్గొనడం జరిగినది.

# కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

పెంజర్ల లో సిసి రోడ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ జగన్



**కొత్తూర్ జులై 20 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుండి రూ.ఏడు లక్షలతో గ్రామపంచాయతీ నుండి హనుమాన్ టెంపుల్ వరకు సిసి రోడ్ పనులను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కటికే మైబూజి, గ్రామస్తులు డీలర్ రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,కాంగ్రెస్ నాయకులు మామిడి అర్జున్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఆకనపల్లి సహదేవ్,డి బుచ్చయ్య,కే పెంటాజి, గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది

ఓటరు జాబితా సవరణకు అంతా సహకరించాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాశం కృష్ణ



**కొత్తూర్ జులై 20 (ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాశం కృష్ణ చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాశం కృష్ణ ఇంటింటా తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఓటర్లు ఫారాలను ఎలా నింపాలో తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాశం కృష్ణ మాట్లాడుతూ..అనర్హులు ఎవరు ఓటరు జాబితాలో నమోదు కాకుండా అర్హులంతా నమోదయ్యేలా అర్హులు ఎవరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా సర్ ప్రక్రియ దోదపడుతుందన్నారు. ఫారాలను సేకరించడానికి బిఎల్వోలు ఇళ్లను సందర్శిస్తారని చెప్పారు. రెండు పారాలలో బిఎల్వో లు ఒక ఫారాన్ని ఓటర్ల వద్దే ఉంచి మరోపారాన్ని సేకరిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ సురేష్, బేరి శ్రీనివాసులు,డాక్టర్ ప్రకాష్ గనిబై, బిఎల్ఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి పరధిలోని నంది చౌక్ పార్క్, జయభేరి పార్క్‌లో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 20(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి పరధిలోని నంది చౌక్ పార్క్ , జయభేరి పార్క్ నందు నిర్వహించిన ఎస్ ఐ ఆర్ -2026 ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు విలువైనదని, ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, డి.సి.సి కమిటీ జనరల్ సెక్రటరీ బైరి ప్రశాంత్ గౌడ్, అన్నారం గోపాల్ రెడ్డి, జిల్లా లెబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాధవి గోపాల్ రెడ్డి, ఏ - బ్లాక్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ రేణుక అశోక్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏరోళ్ల కృష్ణ, ఎస్.కె ఇబ్రహీం, శ్రీనివాస్ మరియు నియోజకవర్గ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో సూరారం పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే బాలరాజు ఘున సన్మానం



**కుత్బుల్లాపూర్ జులై 20(ప్రజా జ్యోతి )** సూరారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన బాలరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిషన్ మాజీ కార్పొరేటర్ శ్రీ రావుల శేషగిరి , బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ , మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం , శ్రీరాములు , మాధవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కే బాలరాజు గతంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించిన సమయంలో, ముఖ్యంగా కరోనా మహమ్మారి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచి శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించారని కొనియాడారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, నిష్పాక్షికంగా పరిష్కరించే అధికారిగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. మళ్లీ సూరారం పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు చేపట్టడం స్థానిక ప్రజలకు ఆనందదాయకమని తెలిపారు. ఆయన నాయకత్వంలో సూరారం పరిధిలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం, మెరుగైన పోలీసు సేవలు అందుతాయనే పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కే బాలరాజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు ఇదే సేవాభావంతో న్యాయం చేయాలని ఆకాంక్షించారు.

# ఆలయ భూములను స్వాధీనం చేసుకోండి.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ జూలై 20(ప్రజా జ్యోతి )** హైకోర్టు ఆదేశాల ప్రకారం జగతగిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం పరిధిలోకి వచ్చే ప్రభుత్వ స్థలాన్ని సుమారు 14 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవలనీ హై కోర్ట్ ఇచ్చిన తీర్పును అమలు చెయ్యాలని కోరుతూ నేడు ప్రజవానిలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మే నెలలో హై కోర్టు తీర్పునిస్తే ఇప్పటివరకు ఎలాంటి చర్యలకు పునుకోలేదని దాని వల్ల మిగితా భూమి కూడా కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని కావున వెంటనే హై కోర్టు ఇచ్చిన తీర్పుని అనుసరించి భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్,కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్,బాబు,సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కార్ఖానా ప్రభుత్వ బాలికల పాఠశాలకు రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు -- ఎమ్మెల్యే శ్రీగణేష్ శంఖుస్థాపన



**బోయిన్ పల్లి, జూలై 20 (ప్రజా జ్యోతి):** కార్ఖానాలోని ప్రభుత్వ బాలికల పాఠశాల అభివృద్ధికి రూ.30 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరవడంతో చేపట్టనున్న పలు మౌలిక సదుపాయాల పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా పాఠశాలలో అవసరమైన అభివృద్ధి పనులను ఈ ప్రత్యేక నిధులతో త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేసే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి నిరంతరం కృషి

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ డివిజన్ లో 90.20 లక్షల నిధులతో సీసీ రోడ్లకు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 20 (ప్రజా జ్యోతి)** ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ డివిజన్ లోని న్యూ గ్రీన్ సిటీ కాలనీ, బుద్వేల్ సిగ్నేచర్ అపార్ట్మెంట్ సమీపంలో 90.20 లక్షల నిధులతో సీసీ రోడ్లకు పనులకు సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌ను ప్రతి కాలనీని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యం అన్నారు. ప్రజలకు మెరుగైన నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు మంజూ చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కాలనీ వాసులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను సైతం వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ నగర్‌లో ఇళ్ల కూల్చివేత తాత్కాలికంగా నిలిపివేత.. బాధితులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ భరోసా



**కుత్బుల్లాపూర్ జులై 20(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సాయిబాబా నగర్ డివిజన్‌లోని శివాలయ నగర్, సర్వే నంబర్ 49లో నివసిస్తున్న నిరుపేదల ఇళ్లను రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తున్నారన్న సమాచారంతో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కూల్చివేత పనులు చేపడుతున్న స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ మరియు ఇతర రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో ఆయన మాట్లాడి, నిర్మాణాల కూల్చివేతను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ మనో చౌదరితో మాట్లాడి బాధితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రెవెన్యూ అధికారులు కూల్చివేత చర్యలను తాత్కాలికంగా నిలిపివేసి వెనుదిరి. అనంతరం బస్తీవాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు తమ సమస్యపై స్పందించి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు

# రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం చాలా దారుణం

**రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి**

**రైతులు భూములు కోల్పోతే వారికి జీవన ఉపాధి ఏంటి**

**రైతులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పోరాటం ఆగదు**





**రాజేంద్రనగర్, జూలై 20 (ప్రజా జ్యోతి)** రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం చాలా దారుణం అని శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ గ్రామంలో రైతులు తమ భూములు తమకు కావాలని కొరకు పోరాడుతుంటే పోలీసులు రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం బహదూర్ గూడ లక్ష్మితాండలో రైతులను కలిసి భరోసా కల్పించిన శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు.ఠఈ సందర్భంగా మాట్లాడుతూ బహదూర్గూడ మహిళా రైతులపై నాన్బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అత్యంత దారుణమైన చర్య అన్నారు. రైతులు తమ భూములు, జీవనోపాధిని కాపాడుకోవాలని ప్రజాస్వామ్యబద్ధంగా చేస్తున్న ఆందోళనలను అణిచివేసేందుకు మహిళా రైతులపై సైతం నాన్బెయిలబుల్ కేసులు నమోదు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని అన్నారు.తమ హక్కుల కోసం ప్రశ్నించిన మహిళలను నేరస్థులుగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ప్రజల సమస్యలను వినాల్సిన ప్రభుత్వం, పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి భయభ్రాంతులకు గురిచేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. బహదూర్గూడ రైతుల డిమాండ్ తమ భూములకు న్యాయం జరగాలి, చట్టబద్ధమైన హక్కులు కాపాడబడాలి, అలాంటి న్యాయమైన పోరాటాన్ని కేసులతో అణచివేయాలని ప్రయత్నిస్తే ప్రజలలో ఆవేదన, ఆక్రోషం మరింత పెరుగుతుందన్నారు.మహిళా రైతులు సహా రైతులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. బహదూర్గూడ భూ సమస్యపై పారదర్శకంగా విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలన్నారు. నాలుగు సార్లు ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా గెలిచిన ప్రకాష్ గౌడ్ రైతుల పక్షాన ఉండి రైతులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రైతుల పక్షాన ఉండి రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతుందన్నారు. రైతులెవరు అధైర్యపడుద్దన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాచమల్ల జయసింహ, పరమేశ్వరి, రాహుల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులు, యువతపై పోలీసుల లాఠీచార్జ్ అమానుషం

**నీట్ పేపర్ లీకేజీ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**

**శేరిలింగంపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి):** ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై న్యాయం కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు,యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత అమానుషమని, ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ తీవ్రంగా ఖండించారు.నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన తీవ్రమైన కుంభకోణమని పేర్కొన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన అసలు సూత్రధారులను కాపాడుతూ, న్యాయం కోరుతున్న విద్యార్థులపై పోలీసు బలప్రయోగానికి పాల్పడటం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై లాఠీలు ఎత్తడం సిగ్గుచేటని అన్నారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,ఈ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ యువతకు నాణ్యమైన,పారదర్శకమైన విద్యా వ్యవస్థను అందించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని, కానీ పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలు, అవినీతి, నిర్లక్ష్యంతో విద్యార్థుల విశ్వాసాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించారు.విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని,పోలీసుల దౌర్జన్యంపై స్వతంత్ర విచారణ జరిపించాలని, నీట్ పేపర్ లీకేజీ కుట్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని టి.రామకృష్ణ డిమాండ్ చేశారు.




# హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఒక్క లక్ష ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**హైదరాబాద్ పరిధిలోని ఇల్లు లేని పేదలందరికీ ఒక్క లక్ష ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




**శేరిలింగంపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదట విడతగా హైదరాబాద్ క్యూర్ పరిధిలోని ఇళ్లు లేని పేదలందరికి 1 లక్ష ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే గొప్ప కార్యక్రమానికి సోమవారం బోనాల పండుగ సమయం పవిత్ర ఆషాడ మాసంలోడా. బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,మహ్మద్ అజారుద్దీన్,క్యూర్ పరిధిలోని 16 నియోజకవర్గాల శాసనసభ్యులు,ఎమ్మెల్సీ లు అధికారుల సమక్షంలో శ్రీకారం చుట్టడం జరిగినది. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు విధానం, అర్హతలు, విధివిధానాలు తెలియచేసే బ్రోచర్ను విడుదల కార్యక్రమంలో పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... మహానగరం హైదారాబాద్ లో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు రేపటి నుండి శ్రీకారం క్యూర్ పరిధిలో లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ.గ్రామం నుంచి మహానగరం వరకు ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పిస్తాం పేదల సొంతింటి కలలను సాకారం చేయడమే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ సంకల్పం. అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో 2.50 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో 1 లక్ష ఇండ్లు కలిపి మొత్తం 3.50 లక్షల కొత్త ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నాం.గత ఏడాది మంజూరు చేసిన 4.50 లక్షల ఇళ్లతో కలిపి మొత్తం 8 లక్షలకు పైగా పేద కుటుంబాల జీవితాల్లో సొంతింటి వెలుగులు నింపుతూ ప్రజా ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తోంది. రాష్ట్రం లో పేదవాడి సొంతింటి కల నెరవేరే వరకు ఇందిరమ్మ ఇళ్ల యజ్ఞం నిరంతరంగా కొనసాగుతుంది. ఇది ఒకసారి చేపట్టి ముగించే కార్యక్రమం కాదు అని. రాష్ట్రంలో గూడు లేని ప్రతి అర్హులైన నిరుపేద కుటుంబానికి చివరి లబ్ధిదారుని వరకు గౌరవప్రదమైన సొంతింటిని నిర్మించి అందించే వరకు ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించిన ప్రభుత్వం, ఇప్పుడు హైదరాబాద్ నగరంతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల సొంతింటి కలను కూడా నిజం చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగినది అని, పేదల ఇళ్ల కోసం నగరంలో కోట్ల రూపాయల విలువైన అత్యంత కీలక ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించింది, ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను బట్టి ఒక ఎకరా నుండి ఐదు ఎకరాల వరకు స్థలాలను సేకరించింది.మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గచ్చిబౌలి ,అంజయ్య నగర్,లలో నిర్మించిన 9 టవర్లలో నిర్మించడం జరిగిందినని మన నియోజకవర్గంలో 1080 ఇండ్లు నిర్మించడం జరుగుతుంది అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేస్తామని, ఇదొక సువర్ణ అవకాశం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.తెలంగాణ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇండ్ల పథకం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా మిగిలిపోతుంది. అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

# సర్ ప్రక్రియలో పొరపాట్లు లేకుండా చూడాలి

**ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం**

**నిజమైన ఓటర్లకు అన్యాయం జరగవద్దు**

**బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్**



**కొత్తూర్ జులై 20 (ప్రజా జ్యోతి)** బిఎల్వోలు సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియ నమోదులో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్ సూచించారు. సోమవారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్ ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ పారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్ పత్రాల నమోదును సమగ్రంగా పరిశీలించాలని, కొత్తగా ఫోటోలను అతికించాలని వారు స్పష్టం చేశారు. ఓటర్ జాబితాలో పొరపాటులను సవారించడం, కొత్త ఓటర్ల నమోదు కోసం చేపట్టిన ఈ ప్రక్రియను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని ఆయన అన్నారు.అలా ఉంటే ఏడాది జైలు శిక్ష,జరిమానా పడుతుందని ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ మైలారం సుజాత, నాయకులు దయానంద్,సుధాకర్ రెడ్డి, నర్సింలు,జగన్,అశోక్, పద్మారావు,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు బంగారు అవకాశం

**ఉచిత నైపుణ్య శిక్షణలతో ఉపాధి హామీ**

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్, ప్రతినిధి జూలై 20( ప్రజా జ్యోతి):** గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు పెంచి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైకోర్ ( టి ఆర్ ఐ సి ఓ ఆర్) ద్వారా ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణలను జిల్లాలో విస్తృతంగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, తెలిపారు. వ్యవసాయం, బ్యూటీ అండ్ వెల్నెస్, అప్పారెల్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ, టెలికాం, లాజిస్టిక్స్, ఐటీ, ఐటీఈఎస్, ఆటోమొబైల్ వంటి పలు రంగాలలో మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణలు అందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10,500 మంది నిరుద్యోగ గిరిజన యువతకు ఈ శిక్షణలు అందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. జాతీయ నైపుణ్య అర్హతా చట్రం ( ఎన్ ఎస్ క్యూ ఎఫ్) ప్రమాణాలకు అనుగుణంగా గుర్తింపు పొందిన సంస్థల ద్వారా శిక్షణలు నిర్వహించబడతాయని, శిక్షణ పూర్తయ్యాక ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన అర్హులైన గిరిజన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిస్తూ, ఆసక్తి గల వారు ఈ నెల 25లోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ( డి టి డి ఓ) కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8464006666 నంబర్ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వేగం పెంచండి

**కలెక్టర్ దీపక్ తివారీ**





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 20( ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి 104 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్లో ఉన్న 150 ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ. వెంకటా చారి, డీఆర్ఓ స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) పూజ, జడ్పీ సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజావాణిలో హౌసింగ్, పెన్షన్, విద్యుత్, గురుకుల ప్రవేశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు సమన్వయమే కీలకం:

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్**
**గోల్కొండ రిసార్ట్‌లో సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో సరిహద్దు నేరాల సమన్వయ సమావేశం**





**శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి):** సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోల్కొండ రిసార్ట్‌లో బోర్డర్ క్రైమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్,ఐపీఎస్ అధ్యక్షత వహించగా, హైదరాబాద్, ఫ్యూచర్ సిటీ, సంగారెడ్డి, మెదక్, తదితర సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ...సరిహద్దు ప్రాంతాల్లో జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసు శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన సమాచార మార్పిడి, సంయుక్త కార్యాచరణ అత్యంత కీలకమని అన్నారు. ఒక కమిషనరేట్ లేదా జిల్లా పరిధిలో నేరానికి పాల్పడి మరో ప్రాంతానికి పారిపోయే నేరస్థులను గుర్తించి, త్వరితగతిన పట్టుకోవడానికి పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నెట్‌వర్క్, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులు,అంతర్‌రాష్ట్ర ముఠాలు, సైబర్ నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలని,ప్రతి సరిహద్దు పోలీసు యూనిట్ పరస్పరం సమాచారాన్ని వెంటనే పంచుకుంటూ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్, క్రైమ్,ట్రాఫిక్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్,స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఆయా విభాగాల అధికారులు తమ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు,ఎదురవుతున్న సవాళ్లు, నేరాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేసే అంశాలపై ప్రజెంటేషన్లు ఇచ్చి,కార్యాచరణ ప్రణాళికలు మరియు అమలు వ్యూహాలను సమావేశంలో వివరించారు. రౌడీ షీటర్లు,చరిత్ర కలిగిన నేరస్తులు,అంతర్‌రాష్ట్ర ముఠాల కదలికలపై సమాచార మార్పిడి,సంయుక్త చెక్‌పోస్టులు,పెట్రోలింగ్,వాట్సాప్ గ్రూపుల ద్వారా తక్షణ సమాచార వినిమయం, మిస్సింగ్ వ్యక్తులు, గుర్తుతెలియని మృతదేహాల వివరాల భాగస్వామ్యం,సీసీటీవీ కవరేజ్ విస్తరణ, సైబర్ నేరాలపై సమన్వయం,వీఐపీ బందోబస్తు, మతపరమైన పండుగలు,భారీ కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ,సామాజిక ఉద్రిక్తతల నివారణ,సహజ విపత్తుల సమయంలో సంయుక్త చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్,జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డావిస్,ఐపీఎస్., కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్,కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్,శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్,ట్రాఫిక్ డీసీపీ ఐ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, డీసీపీ (క్రైమ్స్) ముత్యం రెడ్డి, డీసీపీ (స్పెషల్ బ్రాంచ్) వై. వి. ఎస్. సుధీంద్ర, డీసీపీ (మహిళా, శిశు భద్రత విభాగం) సృజన కరణం,డీసీపీ (సైబర్ క్రైమ్స్) పుష్ప, రోడ్ సేఫ్టీ విభాగం అధికారులు, మెడ్చల్ ఎస్‌వోటీ డీసీపీ, ఎస్‌వోటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ--2 రవికుమార్, వివిధ సరిహద్దు కమిషనరేట్లు,జిల్లాల పోలీసు అధికారులు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో భారీ కుంభకోణం

**సహకార సంఘంలో 12 కోట్ల మేరా నిధులు మాయం**
**లబోదిబో మ్మంటున్న 325 మంది ఖాతాదారులు**
**116 మంది ఖాతాదారులకు నకిలీ బాండ్లు అందజేత, ఆన్లైన్ లో నమోదు చేయని వైనం**
**తమకు న్యాయం చేయాలంటూ డిపాజిట్ దారులు సహకార సంఘం ముందు ధర్నా**
**ధర్నా విరమించాలని ఖాతాదారులకు శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి విజ్ఞప్తి, పరిస్థితి ఉద్రుతం**








**రాజేంద్రనగర్, జూలై 20 (ప్రజా జ్యోతి)** సహకార సంఘంలో ఏకంగా 12 కోట్లు నిధులు మాయమైన ఘటన శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చోటుచేసుకుంది. ఛవివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో దాదాపు 325 మంది రైతులు ఖాతాదారులు తమ అకౌంట్లో లక్షల కొద్ది డబ్బులు డిపాజిట్ చేసుకున్నారు. మొత్తం చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో దాదాపు 12 కోట్ల మేర డిపాజిట్ డబ్బులు మాయమైనట్లు ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా దాదాపు 116 మంది లక్షల్లో డిపాజిట్ చేసిన వారికి నకిలీ బాండ్లు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేయని వైనం వెలుగు చూసింది. ఖాతాదారులు ఇప్పుడు వచ్చి సహకార సంఘంలో సీఈవో ను అడిగితే ఇది ఆన్లైన్లో లేదు తప్పుడు బాండ్ అని చెప్పడంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. పిల్లల పెళ్లిళ్ల కొరకు, చదువుల కొరకు ఎన్నో ఆశలు పెట్టుకొని లక్షలాది రూపాయలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డిపాజిట్ చేస్తే ఇప్పుడు డబ్బులు లేవంటే ఎవరికీ చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుంభకోణం అంతా గత 15 సంవత్సరాలుగా జరుగుతుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అప్పటి సీఈవోలుగా పనిచేసిన కృష్ణారెడ్డి, యాదయ్యలు ఈ కుంభకోణంలో కీలకపాత్ర వహించినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా సహకార సంఘం పాలకవర్గం చైర్మెన్‌లుగా పనిచేసిన చైర్మన్లతో పాటు పాలకవర్గాలకు ఈ డిపాజిట్ల కుంభకోణంలో పాత్ర ఉన్నట్లు ఖాతాదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్ లకు, పాలకవర్గానికి తెలియకుండా ఇంత పెద్ద కుంభకోణం ఎలా జరుగుతుందని ఖాతాదారుల ప్రశ్నిస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు సహకార సంఘం చుట్టూ తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఖాతాదారులు తిరిగిన పట్టించుకోకపోవడంతో సోమవారం సహకార సంఘం గేటు ముందు బైఠాయించి ఆందోళన దిగారు. తమకు న్యాయం చేయాలని తమ చెట్లు తమకు వాపసు ఇవ్వాలని ఆందోళన దిగారు. 12 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఖాతాదారులు డిమాండ్ చేశారు. దీంతో అక్కడ పరిస్థితులు ఉధృతంగా మారడంతో శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి చేరుకొని ఖాతాదారులను ధర్నా విరమించాలని పై అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# రెమిడీయేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పరిగి మండల విద్యాధికారి





**పరిగి, జూలై 20 (ప్రజాజ్యోతి):** మౌలిక భాషా గణిత సామర్థ్యాల నైపుణ్యాలను సాధించడంలో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఆదుకోవడానికి ప్రతిరోజు ప్రత్యేకంగా కేటాయించిన సమయమే రెమిడీయేషన్ అని పరిగి మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వారు ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్స్ కొరకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జడ్. పి. హెచ్. ఎస్ నెంబర్ వన్ పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశం విద్యార్థులకు ప్రత్యక్ష బోధన మార్గదర్శకత్వంతో అభ్యాసనం అలాగే తప్పుల సవరణ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో నేర్చుకోవడం వారికి ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు ప్రోత్సహించడం చేయాలని మండల విద్యాధికారి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో రూప్ ఖాన్ పెట్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ బాలయ్య, జెడ్పిహెచ్ఎస్ నెంబర్ వన్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జ్యోతి, మండల రిసోర్స్ పర్సన్స్ ఎండి ఉస్మాన్ అలీ , ఎం రాజేష్, వెంకట ప్రసాద్, నరేందర్, సీఆర్పీలు చంద్రశేఖర్, శ్రీనివాస్ ఎమ్మార్సీ సిబ్బంది మోహన్ బాబు, శ్రీశైలం, తోపాటు లవివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు 50 శాతం మంది ఈ ఫస్ట్ స్పెల్ కు హాజరయ్యారు. ఫస్ట్ స్పెల్ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించబడుతుంది. మిగిలిన 50% ఉపాధ్యాయులకు 23వ తేదీ నుండి మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇక్కడ మండల రిసోర్స్ పర్సన్ చెప్పిన బోధన అంశాలు విద్యార్థుల ప్రగతికి ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు.

## విద్యార్థులకు పెన్నులు పెన్సిల్ రబ్బర్ పంపిణీ చేసిన కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకట్



**బషీరాబాద్ జులై 20 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామం కెవిపిఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షుడు కే వెంకటేష్ తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ప్రథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, రబ్బర్ ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్య అనేది ప్రతి విద్యార్థికి భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ విద్యార్థులకు అవసరమైన విద్య సామాగ్రిని అందించడం ఆనందంగా ఉందని అన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని స్వాధినియోగం చేసుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు వెంకటేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరుణ దేవ కరుణించవ

-వర్షాలు సమృద్ధిగా కురవాలి
-పాడి పంటలతో రైతు సంతోష పడాలి
-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు జులై 20 ప్రజా జ్యోతి :-** ఈ ఏడాది జూన్ మాసం నుండి వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు ఎండు ముఖం పట్టాయనే నేపథ్యంలో తాండూరు పట్టణం గంజ్ ఆవరణలో ది గ్రేన్ అండ్ సీడ్స్ మార్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రుద్రాభిషేకం,జలాభిషేకం పంచసూక్త, హోమ సహిత, వరుణ యాగానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వరుణ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణ దేవా కరుణించవయ్యా అంటూ పూజలు నిర్వహించి హోమాలు నిర్వహించారు. అదేవిధంగా వరణ యాగంలో భాగంగా వరుణ దేవునికి జలాభిషేకం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, ఎస్ఐఆర్ నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు, ప్రభాకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 20(ప్రజా జ్యోతి):** వికారాబాద్ నియోజకవర్గం, కోట్పల్లి మండలం, బీరోల్ జిన్నారం గ్రామాలలో పర్యటించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఎస్ఐఆర్ కార్యక్రమ వివరాలు ఆయన అడిగి తదనంతరం పార్టీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని స్పందించారు. రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తరువాత ఏమి కోల్పోయారో ప్రజలకు అర్థమైందన్నారు. గ్రామాలలో మంచినీళ్లు, కరెంటు చక్కగా ఇవ్వలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. ఎల్నినో వస్తుందని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని అన్నారు. చాలాసార్లు రైతుబంధు ఎగ్గొట్టి, మొన్న కొద్ది మందికి వేసి, చేతులు దులుపుకున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. తొందరలో భారత రాష్ట్ర సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ వద్దు..!

- వెంటనే పరిష్కరించండి:
- అధికారులకు ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆదేశం



**చేవెళ్ల, జూలై 20 (ఆంధ్రజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 7 ఫిర్యాదులు స్వీకరించారు. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 3, పింఛన్లకు సంబంధించినవి 2, హౌసింగ్‌కు సంబంధించినది 1, విద్యాశాఖకు సంబంధించినది 1 ఉన్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి వినతిపై నిర్దేశిత గడువులోగా చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ వివిధ శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం -రూ.1లక్ష 43,200 విలువ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**పాఠశాల సిబ్బంది లక్ష రూపాయలు సహాయం అభినందనీయం**

**తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు జులై 20 ప్రజా జ్యోతి** :-వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గూర్తి గ్రామ శివారుని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థి సుశాంత్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ 1 లక్ష 43 వేల 200ల రూపాయల విలువ చేసే చెక్కును పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి సమక్షంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు.గత కొన్ని రోజుల క్రితం బషీరాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు జరుగుతుండగా విద్యార్థి సుశాంత్ పై ప్రమాదవశత్తు చెట్టు కొమ్మ విరిగి పడి సుశాంత్ తలపై పడి, తలకు బలమైన గాయం కావడం తో చికిత్స కోసం హైదరాబాద్ లోని ఆలివ్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలే కోలుకున్న సుమంత్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1లక్ష 43,200 విలువ గల చెక్కు మంజూరైనట్లు చెప్పారు. అప్పట్లో సుశాంత్ వైద్యం కోసం సహాయంగా రూ.20వేల ఆర్థిక సహాయం అందించినట్లు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా పాఠశాల సిబ్బంది అందరి సహకారంతో రూ లక్ష రూపాయల నగదును సుశాంత్ కుటుంబ సభ్యులకు అందించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. దీంతో సుశాంత్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుశాంత్ కుటుంబ సభ్యులు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం




**తాండూరు జులై 20 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఈ క్రింద పేర్కొన్న విధముగా అతిథి అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయడం కోసం అర్హులైన అభ్యర్థుల ద్వారా దరఖాస్తులను కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్. వసంత కుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2026--2027 విద్యా సంవత్సరానికి గాను తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహించడం కోసం అతిథి అధ్యాపకులుగా (గెస్ట్ ఫాకల్టీ )సిబ్బందిని భర్తీ చేయడం జరుగుతుందని చెప్పారు.అర్హులైన, అనుభవజ్ఞులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులను ఈ నెల 22 సాయంత్రం 4 గంటలలోపు కళాశాలలో స్వయంగా సమర్పించాలన్నారు. సబ్జెక్టుల వారీగా ఖాళీల సంఖ్య: (ఇంగ్లీష్ మీడియం ) ఇంగ్లీషు 2,వాణిజ్యశాస్త్రం 2,కాగా (ఉర్దూ మీడియం)1 రాజకీయశాస్త్రం 1,గణిత శాస్త్రం1,కంప్యూటర్ సైన్స్,అప్లికేషన్స్ 2, హిందీ1,జంతు శాస్త్రం1,వృక్ష శాస్త్రం1,ఉర్దూ1, పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థులకు అర్హతలు సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలన్నారు.( ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు కనీస అర్హత 50 శాతం మార్కులు ఉండాలన్నారు. పి హెచ్ డి, నీట్, సెట్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది అన్నారు.సంబంధిత సబ్జెక్టులోబోధన అనుభవంఉన్నవారు కోరబడుతున్నారు. బోధన అనుభవం ఉన్న అభ్యర్థులు తప్పనిసరి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

# డెక్కన్ లయన్స్ క్లబ్ 41వ అధ్యక్షుడిగా ఏమిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**తలకొండపల్లి బిడ్డకు హైదరాబాద్ లో అరుదైన గౌరవం**





**రంగారెడ్డి జూలై 20 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు ఏమిరెడ్డి.వెంకటేశ్వర్ రెడ్డి (ఎస్ఎస్ కార్ డెకర్స్ చంపాపేట్ యాజమాని) లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ ఎంజెఎఫ్ 2026--27 సంవత్సరానికి 41వ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.లైన్స్ సెక్రటరీగా మనీషా సింగ్, ట్రెజరర్ గా ఏ.నవీన్ కుమార్ ను ఎన్నుకున్నారు. హైదరాబాద్లో నిర్వహించిన 41వ క్లబ్ టీమ్ ఇన్స్టాలేషన్ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన రోజే 10 మంది కపుల్స్ ను, మరో ఐదుగురిని లయన్స్ క్లబ్ సభ్యులుగా చేర్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా నాయకులు,మాజీ జిల్లా గవర్నర్లు,జోన్, రీజియన్ చైర్పర్సన్లు, పలువురు లయన్స్ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా విద్య, వైద్యం,పర్యావరణ పరిరక్షణ,రక్తదాన శిబిరాలు,పేదలకు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి సభ్యుడిని సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి సమాజానికి మరింత చేరువయ్యేలా క్లబ్ను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. చుక్కాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అంతర్జాతీయ సేవా సంస్థలో ప్రతిష్టాత్మక బాధ్యతలు చేపట్టడం పట్ల మండల ప్రజలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రాజగోపాల్ రెడ్డి (పీఎంజేఎఫ్), న్యూ మెంబర్ ఇండక్షన్ ఆఫీసర్ డాక్టర్.బండారు ప్రభాకర్ (పిఎంజెఎఫ్), రీజియన్ చైర్ పర్సన్ మనోహర్,జోనల్ రీజియన్ పర్సన్ దిలీప్ కుమార్,లైన్స్ సభ్యులు శివగోపాల్, కృష్ణ ప్రతాప్ సున్నక్సేన్,సుధాకర్ రెడ్డి,నవీన్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఓం ఐం గ్లౌం వారాహ్యై నమః

**శ్రీ వారాహి గుప్త నవరాత్రి మహోత్సవాలు,ఆరవ రోజు**



**ఉప్పల్,జూలై20,(ప్రజాజ్యోతి):** సోమవారం ఉదయం శ్రీ వారాహి అమ్మవారికి సామూహిక కుంకుమార్చనతో ఆరవ రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. అనంతరం మహా హారతి వైభవంగా నిర్వహించబడింది. శ్రీ వారాహి దేవి నవరాత్రుల సందర్భంగా బాషపల్లి నిరంజన్ చారి, బద్దం జ్ఞానేశ్వర్ బండారు రాఘవేందర్ గౌడ్, భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ సేవను నిర్వహించారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమంలో భాగస్వాములైన వారికి, వారి కుటుంబ సభ్యులకు వారాహి అమ్మవారి అనుగ్రహం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు, సర్వాభీష్ట సిద్ధి ఎల్లప్పుడూ కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము. అమ్మవారి దివ్య కృప సకల భక్తులపై ఎల్లవేళలా ప్రసరించి, అందరికీ శుభమంగళాలు, శాంతి, సౌభాగ్యాలు ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తున్నాము.

# తమ ఓటు హక్కును పరిక్షించుకోవాలి వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అత్యంత ముఖ్యమైన ఎన్నికల ప్రక్రియ,ప్రతి అర్హుడైన పౌరుడు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం అంజయ్య నగర్ సిద్ధిక్ నగర్ నందు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,డివిజన్ నాయకులు,ప్రజలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అనేది ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా పునఃసమీక్ష కార్యక్రమంలో ప్రతిఒక్కరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును పరిశీలించుకోవాలని పిలుపునిచ్చారు, ఎస్ ఐ ఆర్ ద్వారా అర్హులైన ప్రతి పౌరుని పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం,తప్పులను సరిదిద్దడం,జాబితాను నవీకరించడం జరుగుతుందని 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.నేను శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు,ముఖ్యంగా యువతకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను,మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించండి,పేరు లేకపోతే వెంటనే నమోదు చేసుకోండి,వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే సవరించుకోండి,అలాగే మీ కుటుంబ సభ్యులు,బంధువులు,పొరుగువారు కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా చైతన్యం కల్పించండి అని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో నాయకులు విక్రమ్ చారి,నందన్న,ఫాజిల్,బ్రహ్మానంద రెడ్డి,కొండల్ రెడ్డి,కృష్ణ గౌడ్,చెన్నయ్య సాగర్,వినోద్ యాదవ్,సురేష్ సాగర్,ప్రసాద్ రెడ్డి,నర్సిములు,భరత్ రెడ్డి,యూత్ నాయకులు శివ గౌడ్,రాజ్ కుమార్,చిరంజీవి,రవి సాగర్,నర్సింహ,విజేందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,లక్ష్మి బాయి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ తరాలకు అమూల్యమైన సంపద.

**శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం వెంకట్ రెడ్డి.**

**తుర్కయాంజాల్ శ్రీ చైతన్య పాఠశాలలో యజ్ఞంల హరితోదయ కార్యక్రమం.**




**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 20 (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ తరాలకు అమూల్యమైన సంపద అని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ లో హరితోదయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం వెంకట్ రెడ్డి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటికి నీరు పోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ సమతుల్యత కాపాడటంతోపాటు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనానికి అవి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఒక చెట్టు తన జీవితకాలంలో వందల కిలోల కార్బన్ డయాక్సైడ్ ను గ్రహించి పర్యావరణాన్ని శుద్ధి చేస్తుందన్నారు.చెట్లు ఉష్ణోగ్రతలను నియంత్రించి భూతాపాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి, భూగర్భ జలాలను పెంపొందించడంలో వర్షపాతం సమతుల్యతను కాపాడడంలో మొక్కలు ముఖ్య భూమిక పోషిస్తాయన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణి మాట్లాడుతూ మొక్కల ప్రాధాన్యత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.మొక్కలను నాటడంతోనే మన బాధ్యత తీరిపోదని, వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకొని మొక్కలు ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలను నాటి ఎంతో ఉత్సాహంగా వాటికి నీరు పోసి మొక్కల ఎదుగుదలకు తమ వంతు కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జితేందర్, డీన్ సాయి సంతోష్, ప్రైమరీ కోఆర్డినేటర్ పరిమళ, ఏవో చంద్రశేఖర్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రీతి, అధ్యాపక బృందం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా

**మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్**

**రాష్ట్ర,జిల్లా కమిటీ అధ్యక్షులకు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అంబటి ప్రభాకర్**

**పదవికి వన్నెతెస్తానని హామీ**



**కొత్తూర్ జులై 20 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు మండలం శేరిగూడ భద్రాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఎంపికయ్యారు.ఈ మేరకు ఇటీవల కాంగ్రెస్ ఓ జాబితాను విడుదల చేసింది.నూతన కార్యవర్గంలో చోటు దక్కడంపై అంబటి ప్రభాకర్ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో జిల్లా స్థాయిలో ప్రాధాన్యత గల పదవి అప్పగించడంపై అంబటి ప్రభాకర్ స్పందించారు. టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ప్రెసిడెంట్ నరసింహారెడ్డి,షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**పార్టీ బలోపేతానికి కృషి**

రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా అంబటి ప్రభాకర్ అన్నారు. సహ నేత, పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి సారథ్యంలో.. గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలతో మండలంలో పార్టీని బలోపేతం చేసినట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను సర్కారు దృష్టికి తీసుకెళ్లడం, పథకాలను ప్రజలకు చేరువ చేయడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చైతన్య పరచడంలో ముందుంటానని ఆయన పేర్కొన్నారు. పార్టీ పదవిని అలంకరణ కోసం కాకుండా ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# పనుల ప్రారంభంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు

సిపిఎం మండల కార్యవర్గ సభ్యుల ఆలంపల్లి జంగయ్య
పలు వార్డుల్లో సమస్యను పరిశీలించిన సిపిఎం బృందం
యుజిడి, సిసి రోడ్డు పనుల్ని వెంటనే ప్రారంభించాలి



యాచారం, జూలై 20 (ప్రజాజ్యోతి): ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పనుల ప్రారంభంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య ప్రశ్నించారు. చింతపట్లలో 4, 5, 6, 9, 10 వార్డులలో నెలకొన్న సమస్యలపై సిపిఎం బృందం పర్యటించింది. జంగయ్య, మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య మాట్లాడుతూ 9, 10 వార్డులలో 25 ఏళ్ళ క్రితం నిర్మించిన డ్రైనేజీలు పూర్తిగా స్తంభించిపోయి ఈగలు, దోమలు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన నేటికీ పనులు ప్రారంభించలేదని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు స్పందించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. 6 వార్డ్ లో సిసి రోడ్డు, యుజిడి కోసం రూ 5 లక్షలు నిధులు మంజూరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేసిన నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు.. కాబట్టి తక్షణమే అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు, 10వ వార్డులో బోర్ లో మోటర్ బిగించి నీటి సమస్య పరిష్కరించాలన్నారు. సర్పంచ్, కార్యదర్శి స్పందించి నీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలి

టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



కూకట్ పల్లి, జూలై 20 (ప్రజా జ్యోతి) కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్‌లో పులి శివా గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిత్యం అనుసంధానమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పులి శివా గౌడ్‌తో పాటు పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను బండి రమేష్ అభినందించారు. బాలానగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, శ్రీకాంత్ పటేల్, తూము వేణు, రామ్మోహన్, మదన్మోహన్, శ్రీకాంత్ గౌడ్, యువజన నాయకులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న సంపంగి కృష్ణయ్యకు ఆర్థికసాయం అందజేత



తలకొండపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సంపంగి కృష్ణయ్య ఇటీవల బైక్ ప్రమాదానికి గురై హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాంపూర్ గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ ముక్కాల అనంత నర్సింహులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి,రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మిద్దెల శ్యాంసుందర్ రెడ్డిలు సోమవారం గాంధీ ఆసుపత్రికి చేరుకొని సంపంగి కృష్ణయ్యను పరామర్శించారు.వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.వారి కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయంగా రాంపూర్ గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ ముక్కాల అనంత నరసింహులు గౌడ్ రూ.5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తమదైన శైలిలో అండగా నిలుస్తానని ఆయన అన్నారు.పదవి ఉన్నా లేకున్నా ప్రజలతోనే ఉంటామని ప్రజల అవసరాల నిమిత్తం ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి,రాంపూర్ గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ ముక్కాల అనంత నర్సింహులు గౌడ్,రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మిద్దెల శ్యాంసుందర్ రెడ్డి,సంపంగి బాల్ రాజ్,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# బస్తీ దవాఖానల మంజూరు తెలంగాణ ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్,జూలై20,(ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ (డైరెక్టర్ , హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ ) సంగీత సత్యనారాయణ, ను మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గంలో కొత్త బస్తీ దవాఖానలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజలకు వారి నివాస ప్రాంతాలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత మందులు, అవసరమైన వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా అదనపు బస్తీ దవాఖానలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ వినతిపై ఆరోగ్య శాఖ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ప్రతి అంశంపై ప్రభుత్వం దృష్టి సారించేలా నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# తెలంగాణ అమరవీరుడు యాదిరెడ్డికి ఘన నివాళి



మొయినాబాద్ :జూలై 20 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరవీరుడు యాదిరెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకుని మొయినాబాద్‌లో ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో యాదిరెడ్డి చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ .....తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం యాదిరెడ్డి చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం, చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సత్తిరెడ్డి, తిరుపతిరెడ్డి, రంగారెడ్డి పాపిరెడ్డి, ముత్యాల్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, ఓం రెడ్డి, తాండ్ర కృష్ణ, లక్ష్మీనారాయణ, గోపాల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాదిరెడ్డి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం ముగింపులో అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

# తొలగించినచోటే విద్యుత్ మీటర్ బిగింపు...

అత్యుత్సాహమే తప్ప ఆరోపణలలో వాస్తవం లేదు....
వాసవం తెలుసుకున్న అధికారులు మీటర్ బిగింపు
జర్నలిస్టుల వృత్తికి మచ్చ తెచ్చేలా వ్యవహరించవద్దు..



ఇబ్రహీంపట్నం జూలై 20 ప్రజాజ్యోతి: ఆదిభట్ల సర్కిల్ బొంగులూరు గ్రామం ఇందిరమ్మ కాలనీలో ఓ పత్రికలో వచ్చిన విద్యుత్ మీటర్ తొలగింపు అనే కథనంలో వాస్తవం లేదు. తన పరిధి దాకున్న అసత్య ఆరోపణలు చేస్తూ అత్యుత్సాహంతో ఈ యొక్క వార్తను రాయడం జరిగింది. సోమవారం విద్యుత్ అధికారుల ఆదేశాల మేరకు తొలగించిన చోటే విద్యుత్ మీటర్ను బిగించడం జరిగింది. ఒక విలేఖరి పై అసత్య ఆరోపణలు చేస్తూ వచ్చిన కథనంలో వాస్తవం లేదని తేలిపోయింది. అత్యుత్సాహంతో వార్త కథనాన్ని ప్రచురించడం జరిగిందని బాధితులు అన్నారు.... తమపై తప్పుడు అభియోగం మోపి, ఒక పత్రిక పేరును ఉచ్చరిస్తూ, వాస్తవం లేని వార్త రాయడం తన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇకముందైన వాస్తవాలు తెలుసుకొని వార్తలు రాయాలని, అవివేకంతో వార్తలు రాసి జర్నలిస్టుల వృత్తికి మచ్చ తేవద్దని సూచించడం జరిగింది.

# పేదల ఇళ్ల పట్టాల జోలికి వస్తే ఉద్యమం తప్పదు

పేదల హక్కుల పరిరక్షణకు ఎమ్మార్పీఎస్ ముందుంటుంది: జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ



మొయినాబాద్ :జూలై 20 ( ప్రజా జ్యోతి) పేదలకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల పట్టాలను తొలగించే ప్రయత్నాలు చేస్తే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ హెచ్చరించారు. మొయినాబాద్ మండలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న పేద కుటుంబాల హక్కులను కాలరాసే విధంగా ఎలాంటి చర్యలు చేపట్టినా ఉద్యమబాట పడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి కేటాయించిన ఇళ్ల పట్టాలకు పూర్తి రక్షణ కల్పించాలని, అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పేదలపై అన్యాయం జరిగితే ఎమ్మార్పీఎస్ మౌనంగా ఉండదని, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు కొండిగారి మహేందర్ మాదిగ, మండల ఉపాధ్యక్షుడు దార్లపల్లి రాజు, సురంగల్ గ్రామ అధ్యక్షుడు కుమార్ మాదిగ, మేడిపల్లి అధ్యక్షుడు ప్రవీణ్, సీనియర్ నాయకులు బాకారం కృష్ణ, సిరిగిరి శ్రీనివాస్ మాదిగతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పేదల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# ఉప్పల్ కాలభైరవ స్వామి దేవాలయంలో వారాహి పూజ,

అన్నప్రసాద వితరణ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్,జూలై20,(ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో నిర్వహించిన పవిత్ర శ్రీ వారాహి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమం అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని వారాహి మాత ను కోరడం జరిగింది. అనంతరం ఆలయ ప్రాంగణం లో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు గుండ మల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# "సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి.

కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు



ఉప్పల్,జూలై20,(ప్రజాజ్యోతి): సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ఇందిర నగర్ కాలనీ వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సోమవారం పరిశీలించారు.నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి అలుగుల అనిల్, వెంకట్ రెడ్డి, తొకట రాజు, గౌరిగె మహేష్, సిల్వేరు ప్రేమ్ కుమార్, బాకారం అరుణ్, నగరం వెంకట్, మండలం నాగరాజు, ప్రశాంత్ రెడ్డి, సల్ల అంజి, జంగయ్య, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మొయినాబాద్ మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడు ఎన్నిక



మొయినాబాద్ : జూలై 20 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని ఎల్కగూడా చర్చిలో చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ పాల్ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసుల సమక్షంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ప్రభు మోషే, ఉపాధ్యక్షుడిగా వెంకన్న పీటర్, ప్రధాన కార్యదర్శిగా ప్రభు, సంయుక్త కార్యదర్శిగా దినకర్, ఖజాంచిగా వేణు కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే డేవిడ్, లక్ష్మణ్‌లను కమిటీ సలహాదారులుగా నియమించారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ పాల్ మాట్లాడుతూ, పాస్టర్ల మధ్య ఐక్యత, సేవాభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. క్రైస్తవ సమాజ అభివృద్ధి, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల విస్తరణకు నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పాస్టర్ల సంఘ నాయకులు, మొయినాబాద్ మండలంలోని వివిధ చర్చిల పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యులు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, సంఘ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ



ఉప్పల్,జూలై20,(ప్రజాజ్యోతి): ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా మురుగునీటి వ్యవస్థల మెరుగుపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఎచ్ఎండబ్ల్యూఎస్) ఎండి పంకజ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఖైరతాబాద్ లోని కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నియోజకవర్గంలో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదించి, ప్రాధాన్యత ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా, సక్రమమైన మురుగునీటి పారుదల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

# "సర్" ప్రక్రియ మనందరి బాధ్యత.

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను అమలు చేయాలి**

**కాంగ్రెస్ శ్రేణులంతా క్షేత్ర స్థాయిలో పని చేయాలి**

**పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ నేతల పిలుపు**





**ఉప్పల్,జూలై20,(ప్రజాజ్యోతి):** అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా తొలగించకుండా చూడాలని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. బీఎల్ఓలతో మన పార్టీ బీఎల్ఏలు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగేలా నాయకులు చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, డివిజన్ కో ఆర్డినేటర్లు, బూత్ కో ఆర్డినేటర్లతో "సర్" ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ కోర్డినేటర్ సుబ్రహ్మణ్యం,ఉప్పల్ కోర్డినేటర్ వరలక్ష్మ,జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచితొలగిపోకుండా అప్రమత్తంగావ్యవహరించాలని సూచించారు. ఎస్ఐఆర్ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండొద్దన్నారు.దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళలు, వలస కార్మికుల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై అవగాహన సమావేశాలు నిర్వహించి, ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. క్లస్టర్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకునేలా చూడాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పార్టీ అత్యంత కీలక అంశంగాపరిగణించిందన్నారు. సర్ ప్రక్రియ తుది దశలో ఉందన్నారు. ఇదే అత్యంత కీలకమన్నారు. ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుని ఆన్ లైన్ చేసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 18 సంవత్సరాల నుండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**హైదర్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి. నిఖిల్**



**కూకట్ పల్లి, జూలై 20 (ప్రజా జ్యోతి)** :18 సంవత్సరాల నిన్నే ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని హైదర్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిఖిల్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ పరిధిలో ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్ లో కొనసాగుతున్న సర్వే కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి. నిఖిల్ పాల్గొన్నారు. సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిఖిల్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులను నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాకేశ్, తరుణ్, మహేందర్, కిరణ్, సామ్యూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు--1లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జక్కుల మహేశ్వర్ రెడ్డి

**ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచన**



**బోయిన్ పల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, వార్డు--1 నాయకులు జక్కుల మహేశ్వర్ రెడ్డి సోమవారం వార్డు--1 పరిధిలోని 22 పోలింగ్ బూత్‌లలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విస్తృతంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్‌వోలు (బి ఎల్ ఓలు), బీఎల్ఏలు (బి ఎల్ ఎలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ చేపడుతున్న తీరును పరిశీలించారు. ఫారాల పంపిణీ, నింపించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, సూచనలను స్వయంగా తెలుసుకున్నారు. అవసరమైన చోట వెంటనే సహాయం అందించి ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసి, ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదయ్యేలా కృషి చేయాలని బీఎల్‌వోలు, బీఎల్ఏలకు జక్కుల మహేశ్వర్ రెడ్డి సూచించారు.

# డెక్కన్ లయన్స్ క్లబ్ 41వ అధ్యక్షుడిగా ఏమిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**తలకొండపల్లి బిడ్డకు హైదరాబాద్‌లో అరుదైన గౌరవం**




**తలకొండపల్లి జూలై 20 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు ఏమిరెడ్డి.వెంకటేశ్వర్ రెడ్డి (ఎస్ఎన్ కార్ డెకర్స్ చంపాపేట్ యాజమాని) లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ ఎంజేఎఫ్ 2026--27 సంవత్సరానికి 41వ అధ్యక్షుడిగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.లైన్స్ సెక్రటరీగా మనీషా సింగ్,ట్రెజరర్ గా సి.నవీన్ కుమార్ ను ఎన్నుకున్నారు.హైదరాబాద్‌లో నిర్వహించిన 41వ క్లబ్ టీమ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన బాధ్యతలను స్వీకరించారు.బాధ్యతలు చేపట్టిన రోజే 10 మంది కపుల్స్ ను,మరో ఐదుగురిని లయన్స్ క్లబ్ సభ్యులుగా చేర్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా నాయకులు,మాజీ జిల్లా గవర్నర్లు,జోన్,రీజియన్ చైర్‌పర్సన్లు, పలువురు లయన్స్ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా విద్య,వైద్యం,పర్యావరణ పరిరక్షణ,రక్తదాన శిబిరాలు,పేదలకు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రతి సభ్యుడిని సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి సమాజానికి మరింత చేరువయ్యేలా క్లబ్‌ను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.చుక్కాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అంతర్జాతీయ సేవా సంస్థలో ప్రతిష్ఠాత్మక బాధ్యతలు చేపట్టడం పట్ల మండల ప్రజలు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రాజగోపాల్ రెడ్డి (పీఎంజేఎఫ్),న్యూ మెంబర్స్ ఇండక్షన్స్ ఆఫీసర్ డాక్టర్.బండారు ప్రభాకర్,రీజియన్ చైర్ పర్సన్స్ మనోహర్,జోనల్ రీజియన్ పర్సన్ దిలీప్ కుమార్,లైన్స్ సభ్యులు శివగోపాల్,కృష్ణ ప్రతాప్ సున్నుక్తసేన్,సుధాకర్ రెడ్డి,నవీన్ కుమార్,లయన్స్ క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్లో తోడుండడమే కాంగ్రెస్ పార్టీ నిబద్ధత

**సర్పంచ్ సంగెం చైతన్య రాజు**

**లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**



**యాచారం, జూలై 20 (ప్రజాజ్యోతి):** ప్రజాహిత సంక్షేమ పాలనలో ప్రజల కష్టాల్లో తోడు ఉండడమే కాంగ్రెస్ పార్టీ నిబద్ధత అని సర్పంచ్ సంగెం చైతన్య రాజు అన్నారు. నానక్ నగర్ లో జోగు జంగయ్య, జోగు యాదమ్మ, ఎడ్ల మహేందర్ అనారోగ్యంతో ఉంటూ వైద్య ఖర్చులకోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో జోగు జంగయ్యకు రూ. 54 వేలు, జోగు యాదమ్మకు రూ.34 వేలు, ఎడ్ల మహేందర్ కు రూ. 10 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వాటిని సర్పంచ్ లబ్ధిదారులకు అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా భరోసా ఇస్తుందని సర్పంచ్ చెప్పారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడంలో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయడంలో ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ కాలనీ ఫేజ్-2 నూతన కమిటీ సభ్యుల సన్మానం

**కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్ -- కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ**



**కూకట్‌పల్లి, జూలై 20 (ప్రజా జ్యోతి)** :శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జయశంకర్ కాలనీ ఫేజ్-2లో నూతన కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇటీవల కాలనీ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీక్ ఎన్నిక కావడంతో కాలనీ అభివృద్ధి లక్ష్యంగా కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ నాయకుడు పట్వారీ శశిధర్, రంగారెడ్డి జిల్లా డీసీసీ కార్యదర్శి సత్తూరి శిరీష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను కూడా శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మహమ్మద్ రఫీక్ చిన్న వయస్సులోనే కాలనీ ప్రజల విశ్వాసాన్ని, ప్రేమాభిమానాలను సంపాదించి నేడు కాలనీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. యువ నాయకుడిగా ఆయన సేవా దృక్పథంతో కాలనీ ప్రజల సమస్యలను గుర్తించి సమర్థవంతంగా పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆకాంక్షించారు. జయశంకర్ కాలనీ ఫేజ్-2లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి కొత్త కమిటీ చొరవ తీసుకుని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవాభావంతో పనిచేస్తే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే కాలనీ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని పట్వారీ శశిధర్ హామీ ఇచ్చారు. ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని, కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి విషయంలో అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. నూతన అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులతో కలిసి ప్రతి కుటుంబ సమస్యను తెలుసుకుని, కాలనీ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సహకారంతో జయశంకర్ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, రాజమణి, కె. విజయ్ కుమార్, ఐ. అంజలి, శివరాం, ప్రభాకర్, శాంతి, శ్యామ్, వినోద్, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, యువకులు, మహిళలు, టీం పట్వారీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ ఏర్పాటుతో జయశంకర్ కాలనీ ఫేజ్-2లో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# 'తెలంగాణ స్పోర్ట్స్ సైన్స్-స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్‌గా ...



**సోమాజిగూడ,జులై20(ప్రజాజ్యోతి)** : భారతదేశ క్రీడా వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచేలా.. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారుల కోసం సెంటర్ ఫర్ స్పైన్ ఢ స్పోర్ట్స్ హెల్త్ ను క్రీడా విజ్ఞాన, క్రీడా వైద్య కేంద్రంగా (స్పోర్ట్స్ సైన్స్-స్పోర్ట్స్ మెడిసిన్) తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల ఆరోగ్యం, ప్రదర్శనను మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్న భారతదేశపు మొట్టమొదటి టెక్-ఇంటిగ్రేటెడ్ అడ్వాన్స్‌డ్ స్పోర్ట్స్ సైన్స్ అండ్ మెడిసిన్ ప్లాట్‌ఫామ్‌గా సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ ప్రయాణంలో ఈ గుర్తింపు మరింత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్ (ఐఏఎస్) ఒక అధికారిక ప్రకటన ద్వారా ఈ గుర్తింపును తెలియజేశారని తెలిపారు. క్రీడాకారులకు మద్దతు, విద్యాపరమైన సహకారం, పరిశోధన, సామర్థ్యం పెంపుతో పాటు ఉన్నత స్థాయి క్రీడా విజ్ఞాన కార్యక్రమాల ద్వారా రాష్ట్ర క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడానికి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఎస్ ఏ టి జి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, తెలంగాణ లతో కలిసి సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ పనిచేయాలని ఆయన ప్రోత్సహించారన్నారు. నార్డిక్ హెల్త్ ఫిన్లాండ్, వాల్డ్ పెర్ఫార్మెన్స్ వారిచే అందించబడుతున్న ఆ సంస్థ యొక్క అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, బహుళ విభాగాల విధానాన్ని, క్రీడా వైద్యం, పునరావాసం, క్రీడా విజ్ఞానం, క్రీడాకారుల పనితీరులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సామర్థ్యాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఈ సహకారం తెలంగాణ కోసం ఒక సమగ్రమైన, క్రీడాకారులకే పరిమితమైన మద్దతు వ్యవస్థను నిర్మించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని, దేశంలో క్రీడా వైద్య రంగాన్ని గణనీయంగా ముందుకు తీసుకువెళ్లే సామర్థ్యం దీనికి ఉందని ఆయన పేర్కొన్నారు.

# గగన్ పహాడ్ లో ఆక్రమణకు గురవుతున్న చెరువులను కాపాడాలి

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**

**చెరువులను అక్రమార్కుల నుండి కాపాడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వినతి**




**రాజేంద్రనగర్, జూలై 20 (ప్రజా జ్యోతి)** గగన్ పహాడ్ లో ఆక్రమణకు గురవుతున్న చెరువులను కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.
రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ మండలం గగన్ పహాడ్ లో ఉన్న పెద్ద చెరువు, మామిడి కుంట చెరువు, అప్పచెరువు, బ్రాహ్మణ చెరువులను కాపాడాలని కోరుతూ సోమవారం హైదరాబాద్ లోని హైడ్రా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గగన్ పహాడ్ లోనని పెద్ద చెరువు 98.50 ఎకరాల విస్తీర్ణంలో ఉందని ఈ చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ప్రెస్టేజ్ సంస్థ పెద్ద ఎత్తున ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపడుతుందన్నారు. అంతేకాకుండా మామిడికుంట చెరువు 19.50 ఎకరాల విస్తీర్ణం, అప్పచెరువు 40 ఎకరాలు,తోపాటు బ్రాహ్మణ చెరువుల రియల్ ఎస్టేట్ వ్యాపారం యదేచ్ఛగా ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకొని చెరువులను కాపాడాలని కోరారు. గత నెల 25వ తేదీన కూడా వీటిపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పై ఆందోళన వ్యక్తం చేస్తు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు తెలపడం జరిగిందన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలు తొలగించి చెరువులను పూర్తిస్థాయిలో పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# ఎస్ఐఆర్' ఓటర్ల సవరణ ప్రక్రియపై కీలక సమీక్ష

**క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేసి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి**

**కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్**

**బాలానగర్, జూలై 20 (ప్రజా జ్యోతి)** :క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేసి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్‌లో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. డివిజన్‌లోని ప్రతి బూత్‌ను సందర్శించి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బూత్ స్థాయి ప్రతినిధులతో (బీఎల్ఏలు) కలిసి ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, పరిశీలనపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) సుదర్శన్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. డివిజన్‌లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా, ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దేలా ప్రతి బూత్ పరిధిలో విస్తృతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ) ప్రకారం ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, పరిశీలనతో పాటు ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హుడి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అనంతరం నాయకులతో సమావేశమై ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, పరిశీలనతో పాటు ప్రజలకు అవగాహన కల్పించే అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం



చేయడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, మేడ్చల్ జిల్లా ఫిషర్‌మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, రవి ముదిరాజ్, యూత్ ప్రెసిడెంట్ అర్షద్ సోను, జిల్లా శివ, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, రథోత్సవానికి ట్రాఫిక్ మళ్లింపులు

**జూలై 21, 22 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు -- ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలి: హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు**

బోయిన్ పల్లి,జూలై 20 (ప్రజా జ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానంలో జూలై 21, 22 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం, రథోత్సవం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బల్కంపేట ఆలయం పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు వీలైనంత వరకు ఆ మార్గాలను నివారించి, సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని కోరారు.

ట్రాఫిక్ మళ్లింపులు ఇలా...

. గ్రీన్‌ల్యాండ్స్ -- మాతా టెంపుల్ -- సత్యం థియేటర్ వైపు నుంచి బల్కంపేట, ఫతేనగర్ వైపు వెళ్లే వాహనాలను ఎస్ఆర్ నగర్ 'టీ' జంక్షన్ -- కమ్యూనిటీ హాల్ -- అభిలాష టవర్స్ -- బీకే గూడ క్రాస్ రోడ్డు -- శ్రీరామ్ నగర్ మీదుగా మళ్లిస్తారు. ఫతేనగర్ ఫ్లైఓవర్ నుంచి బల్కంపేట ఆలయం వైపు వాహనాలను అనుమతించరు. వాటిని న్యూ బ్రిడ్జి (హైదరాబాద్ కిచెన్ మార్ట్) -- ఆర్ యు బి -- కట్టమైసమ్మ ఆలయం -- బేగంపేట వైపు మళ్లిస్తారు.


. ఫుడ్ వరల్డ్ -- బకుల్ అపార్ట్‌మెంట్స్ వైపు నుంచి వచ్చే ట్రాఫిక్‌ను సోనాబాయి ఆలయం -- సత్యం థియేటర్ -- మైత్రీవనం -- ఎస్ఆర్ నగర్ వైపు మళ్లిస్తారు.

. బేగంపేట -- కట్టమైసమ్మ ఆలయం వైపు నుంచి బల్కంపేటకు వచ్చే ట్రాఫిక్‌ను నిలిపివేసి, బేగంపేట ఫ్లైఓవర్ -- మాతా టెంపుల్ -- సత్యం థియేటర్ -- మైత్రీవనం మీదుగా అనుమతిస్తారు.

ఎస్ఆర్ నగర్ 'టీ' జంక్షన్ నుంచి ఫతేనగర్ వరకు ఉన్న బై లేన్లు, లింక్ రోడ్లు తాత్కాలికంగా మూసివేయబడతాయి.

భక్తుల కోసం పార్కింగ్ కేంద్రాలు

. ఆర్ అండ్ బి కార్యాలయం
. జిహెచ్ఎంసి గ్రౌండ్
. పద్మశ్రీ అపార్ట్‌మెంట్స్ (డీకే రోడ్ -- నేచర్ క్యూర్ హాస్పిటల్ రోడ్)
. ఫతేనగర్ అండర్ బ్రిడ్జి




. నేచర్ క్యూర్ హాస్పిటల్
. జిహెచ్ఎంసి ప్లే గ్రౌండ్, సనత్‌నగర్

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సోషల్ మీడియా వేదికల ద్వారా ట్రాఫిక్ అప్‌డేట్‌లను తెలుసుకోవాలని, అత్యవసర సహాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్: 9010203626ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ప్రజలు ట్రాఫిక్ మళ్లింపులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్‌కు దూరంగా... క్రీడలకు దగ్గరగా ఉండాలి

**యువతకు చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పిలుపు**

**తంగడపల్లిలో ఘనంగా జీబీఆర్ క్రికెట్ టోర్నమెంట్**

**చేవెళ్ల, జూలై 20 (ప్రజా జ్యోతి):** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడలను జీవన శైలిగా మార్చుకోవాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పిలుపునిచ్చారు. క్రీడలే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది అని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంపొందిస్తాయని అన్నారు. చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామంలో గొల్లగూడెం సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జీబీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతులను అందజేసి అభినందించారు. మొత్తం ఐదు జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో షౌకత్ జట్టు విజేతగా నిలిచి రూ.15 వేల నగదు బహుమతిని కైవసం చేసుకోగా, నరేందర్ జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.10 వేల బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ.. నేటి యువత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడాస్ఫూర్తి క్రమశిక్షణను పెంపొందించడంతో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్‌బెల్ట్




వినియోగించాలని, అతివేగాన్ని నివారిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకుడు గొల్లగూడెం సుధీర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పామేన రాములు, ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమతులు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.!

**ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో యూనిఫాం పుస్తకాల దందాను అరికట్టాలి**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన నేత ముత్యాల మనీష్ పటేల్**

**ఇబ్రహీంపట్నం ఎంఈవోకు వినతిపత్రం అందజేత**

**ఇబ్రహీంపట్నం జూలై 20 ప్రజాజ్యోతి:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన నేత ముత్యాల మనీష్ పటేల్ అన్నారు. ఇబ్రహీంపట్నంలో అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో యూనిఫాంలు, పుస్తకాల పేరుతో జరుగుతున్న అక్రమ దందాను అరికట్టాలని, మండల విద్యాశాఖ అధికారి హిర్యా నాయక్ ను కలిసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ముత్యాల మనీష్ పటేల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో అనుమతులు లేకుండా నడుస్తున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే విధంగా ఒకే దుకాణాల్లో యూనిఫాంలు, పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి అక్రమాలను అరికట్టి, విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని ఎంఈవోను



కోరారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించడంతో పాటు తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎంఈవో హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో మాదిగల పాత్రను విస్మరించొద్దు

**అసలైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి**

**విద్యార్థి,యువ ఉద్యమకారులను విస్మరించడం బాధాకరం**

**ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ**



**తలకొండపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమంలో నిజాయితీగా పోరాడిన ఉద్యమకారులకు తగిన గౌరవం,గుర్తింపు కల్పించాలని ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో అసలైన ఉద్యమకారులను విస్మరించడం బాధాకరమని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఎంఆర్పీఎస్,మాదిగ ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని,ఆ విషయాన్ని నాయకులు మర్చిపోవద్దని పేర్కొన్నారు.వేదికపై సన్మానం పొందిన వారిలో ఉద్యమ సమయంలో లాఠీ దెబ్బలు తిన్న వారు,కేసులు ఎదుర్కొన్న వారు ఎంతమంది ఉన్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు.ఉద్యమంలో ముందుండి పోరాడిన విద్యార్థి నాయకులు,యువతకు గుర్తింపు లేకపోవడం విచారకరమని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అత్యధికంగా నష్టపోయింది యువతేనని,అలాంటి వారిని పక్కన పెట్టి కార్యక్రమాలు నిర్వహించడం సరికాదని విమర్శించారు.ఇకనైనా టీజేఏసీ నాయకులు,నిర్వాహకులు నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని పెంటనోళ్ల నరసింహ మాదిగ కోరారు.

# ఎన్యుమరేషన్ ఫారాలు తప్పనిసరిగా సమర్పించాలి

**- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**- కౌకుంట్లలో ఎన్యుమరేషన్ పారాలు సమర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి**



**చేవెళ్ల జూలై 20(ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఓటర్లందరూ గడువులోగా ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో సోమవారం ఆమె తన ఎన్యుమరేషన్ ఫారాన్ని స్వయంగా నింపి సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్‌వో)కు అందజేశారు. అదే విధంగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కూడా తన ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి బీఎల్‌వోకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి కావడం ద్వారా ఓటర్ల జాబితా మరింత పకడ్బందీగా రూపొందుతుందని పేర్కొన్నారు.

# యెన్కెపల్లిలో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు.. నిబంధనలకు తూట్లు

**సెప్టిక్ ట్యాంకులు లేకుండానే డ్రైనేజీకి మరుగుదొడ్ల అనుసంధానం.. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**

**తెరిచి ఉంచిన వాటర్ మాన్‌హోల్స్‌తో ప్రమాదం పొంచి ఉంది.. వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి**



**మొయినాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో కొత్తగా చేపడుతున్న భవన నిర్మాణాల్లో మున్సిపల్ నిబంధనలను బేఖాతరు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణ అనుమతులు పొందినప్పటికీ, తప్పనిసరిగా నిర్మించాల్సిన సెప్టిక్ ట్యాంకులను ఏర్పాటు చేయకుండా మరుగుదొడ్ల నుంచి వచ్చే మురుగునీటిని నేరుగా డ్రైనేజీ (మోరీ) పైపులకు అనుసంధానం చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. దీనివల్ల గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో వాటర్ మాన్‌హోల్స్ (వాటర్ మాన్యువల్) మూతలు లేకుండా తెరిచి ఉంచడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ మాన్‌హోల్స్‌ను వెంటనే మూసివేసి భద్రతా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల నిబంధనల ఉల్లంఘనలు పెరుగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై, సెప్టిక్ ట్యాంకుల నిర్మాణంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని యజమానులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే తెరిచి ఉన్న వాటర్ మాన్‌హోల్స్‌ను వెంటనే మరమ్మతు చేసి, ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# అభివృద్ధికి పట్టం..ఎమ్మెల్యే కసిరెడ్డికి గ్రామస్థుల పాలాభిషేకం

**అభివృద్ధి సంకల్పానికి గట్టుఇప్పలపల్లి గ్రామ ప్రజలు నీరాజనం**

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అభినందనల వెల్లువ**

**తలకొండపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో సోమవారం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గట్టుఇప్పలపల్లి జేఏసీ నాయకులు మాట్లాడుతూ...తలకొండపల్లి మండలంలోని వెంకట్రావ్ పేట్ ఎక్స్ రోడ్ లోని పద్మ గార్డెన్ నుండి గట్టుఇప్పలపల్లి వరకు రెండు వరుసల బిటి రోడ్డును సాంక్షన్ చేయించినందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. దశాబ్దాల సమస్యకు ఎమ్మెల్యే సహకారంతో పరిష్కారం అయినందున సోమవారం ఎమ్మెల్యేకు గట్టుఇప్పలపల్లి గ్రామ ప్రజల తరఫున అభినందనలు వెల్లువెత్తుత్తాయి. ఈ రహదారి వెంబడి గతంలో అనేక ప్రమాదాలు సంభవించాయని గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా ప్రజల సమస్యను పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడి రెండు లైన్ల బీటీ రోడ్డును మంజూరు చేయించడం పట్ల గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు లైన్ల బిటి రోడ్డు వల్ల గట్టుఇప్పలపల్లితో పాటు చుట్టుపక్కల సుమారు 6 గ్రామాల ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ప్రమాదాలు నివారించేందుకు ఈ రెండు లైన్ల రోడ్డు మంజూరు పట్ల వ్యవసాయ రైతులకు గ్రామస్తులకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన



హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకున్నారని వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధితో పాటు విద్య,వైద్య రంగాల్లో కూడా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మోకురాల అశోక్ గౌడ్,మోకురాల ఆంజనేయులు గౌడ్,ఎదుల శరత్ చంద్ర,ఎదుల అనిల్,కృష్ణజీ,మసున నరహరి,జోలం పెంటయ్య,లచ్చునరి,మల్లయ్య,నర్సింహా మరియు గ్రామ రైతులు,యువకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ కాలనీ ఫేజ్-2 నూతన కమిటీ సభ్యుల సన్మానం

**కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, శశిధర్ పట్వారి**

**కూకట్‌పల్లి, జూలై 20 (ప్రజా జ్యోతి)** : శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జయశంకర్ కాలనీ ఫేజ్-2లో నూతన కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇటీవల కాలనీ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీక్ ఎన్నిక కావడంతో కాలనీ అభివృద్ధి లక్ష్యంగా కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ నాయకుడు పట్వారీ శశిధర్, రంగారెడ్డి జిల్లా డీసీసీ కార్యదర్శి సత్తూరి శిరీష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను కూడా శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మహమ్మద్ రఫీక్ చిన్న వయస్సులోనే కాలనీ ప్రజల విశ్వాసాన్ని, ప్రేమాభిమానాలను సంపాదించి నేడు కాలనీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. యువ నాయకుడిగా ఆయన సేవా దృక్పథంతో కాలనీ ప్రజల సమస్యలను గుర్తించి సమర్థవంతంగా పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆకాంక్షించారు. జయశంకర్ కాలనీ ఫేజ్-2లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి కొత్త కమిటీ చొరవ తీసుకుని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవాభావంతో పనిచేస్తే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే కాలనీ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని పట్వారీ శశిధర్ హామీ ఇచ్చారు. ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని, కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి విషయంలో అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. నూతన అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాలనీ ప్రజలకు



కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులతో కలిసి ప్రతి కుటుంబ సమస్యను తెలుసుకుని, కాలనీ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సహకారంతో జయశంకర్ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, రాజమణి, కె. విజయ్ కుమార్, ఐ. అంజలి, శివరాం, ప్రభాకర్, శాంతి, శ్యామ్, వినోద్, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, యువకులు, మహిళలు, టీం పట్వారీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ ఏర్పాటుతో జయశంకర్ కాలనీ ఫేజ్-2లో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయనే

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఓటరు పాల్గొనాలి

**మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్**

**సర్ ఎన్యుమరేషన్‌పై క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్**

**శేరిలింగంపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలో ఎన్యుమరేషన్ కేంద్రాలకు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించటం జరిగింది. ఈ పరిశీలన సందర్భంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం, వివరాలను సేకరించడం, ఓటర్లతో సమన్వయంను నిర్వహిస్తున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి ఇంటి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, అయోమయాలకు తావు లేకుండా చూడాలని సూచించారు. డివిజన్ పరిధిలో వివిధ పోలింగ్ స్టేషన్లలో ఎన్యుమరేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు సేకరించిన ఫారాల సంఖ్య, పెండింగ్‌లో ఉన్న ఇళ్ల వివరాలను బీఎల్ఓలను నుంచి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా 100 శాతం కవరేజ్ సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బీఎల్ఓలు ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని,వారికి ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న సందేహాలు తెలుసుకుని అవసరమైన మార్గదర్శకాలు అందించాలని బీఎల్ఓలకు సూచించారు. సేకరించిన దరఖాస్తులను అదే రోజు డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్ఓలకు, సూపర్వైజర్లకు ఈ సందర్భంగా సూచించారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా పాల్గొని ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియకు సహకరించాలని ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, సరైన వివరాలతో



ఓటరు జాబితా సిద్ధమైతే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఇంటింటికీ వచ్చే బూత్ లెవల్ అధికారులు లకు అవసరమైన సమాచారం, పత్రాలు అందించి సహకరించాలని కోరారు. అలాగే పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో మార్పులు ఉంటే వాటిని ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా సరిచేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హమీద్ పటేల్ పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ నగర్, సూర్యానగర్ సౌత్‌లో దెబ్బతిన్న రోడ్లు, పార్కు గోడలు పరిశీలన

**అల్వాల్, జూలై 20 ప్రజా జ్యోతి** అల్వాల్ అంబేద్కర్ నగర్, సూర్యానగర్ సౌత్ ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, పార్కు ప్రహరీ గోడలు, విరిగిపోయిన గేట్లను స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రతినిధులు సోమవారం పరిశీలించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, దెబ్బతిన్న రోడ్ల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే పార్కు ప్రహరీ గోడలు, గేట్లు ధ్వంసమవడంతో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.



ఈ పరిశీలన కార్యక్రమంలో తన్నీరు జ్యోతి, గొట్టిముక్కుల జ్యోతి, శ్యామ్, కిరణ్, గోపాల్ రావు, ఆనంద్, రాజిరెడ్డి, చంద్రశేఖర్, లత, మాలతి, లక్ష్మి, అన్సారీ తదితరులు పాల్గొన్నారు. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## భూ సేకరణలో అవకతవకలు వెలుగులోకి తేవాలి

**రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రవీణ్**

**న్యాయం చేయాలని నిరాహారదీక్షకు దిగిన ప్రవీణ్**

**నూతన మార్కెట్ ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వాలి**

**అధికారుల ఏకపక్ష నిర్ణయాలపై మండిపాటు**

**హక్కులను కాపాడాలంటూ నినదించిన రైతులు**

**దీక్షకు సంఘీభావం తెలిపిన రైతులు, నాయకులు**

**యాచారం, జులై 20 (ప్రజాజ్యోతి):** మొండిగౌరెల్లిలో పారిశ్రామిక పార్కు కోసం చేపట్టిన భూ సేకరణలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ రైతుల న్యాయబద్ధమైన హక్కుల కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించి రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోడుకొండ్ల ప్రవీణ్ నిరాహార దీక్షకు పూనుకున్నారు. దీక్ష శిబిరం వద్ద ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేలా



రైతులకు న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ భూసేకరణలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తేవాలని, నూతన మార్కెట్ విలువ ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల అభిప్రాయాలకు తిలోదకాలు ఇచ్చి హక్కులను కాలరాస్తూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాత ధరల ప్రకారం పరిహారం నిర్ణయించడం రైతులకు తీవ్ర అన్యాయమే అన్నారు. వాస్తవంగా రికార్డుల ప్రకారం రైతుల పేర్లపై ఉన్న భూమి, సాగు చేస్తున్న కబ్జా భూమి ఎంత అనే విషయాన్ని అధికారులు స్పష్టంగా వెల్లడించాలని కోరారు. భూ సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని రికార్డు భూములుకు, కబ్జా భూములకు సంబంధించిన పరిహార చెక్కులను ఒకేసారి పంపిణీ చేయాలని అన్నారు. సర్వేలో నమోదు చేసిన రైతుల వివరాలు, వారు దిగిన సర్వే నెంబర్లు, ఫోటోలతో కూడిన పూర్తి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షకు పలువురు రైతుల నాయకులు సంఘీభావం తెలిపారు.

## రోడ్డుపై మురుగు నీటి ప్రవాహం.. హిమాయత్‌నగర్ బస్ స్టాప్ ప్రయాణికు తీవ్ర ఇబ్బందులు

**ఆర్గానిక్ భవనం నుంచి వ్యర్థ జలాలు రోడ్డుపైకి**

**శానిటేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**మొయినాబాద్ :జూలై 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో ఓ ఆర్గానిక్ భవనం నుంచి వ్యర్థ నీరు, మలమూత్ర వ్యర్థాలు నేరుగా రోడ్డుపైకి వదులుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాదచారులు,



విద్యార్థులు, వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణించేందుకు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. వ్యర్థ జలాలు రోడ్డుపైకి రావడం వల్ల పారిశుద్ధ్య సమస్యలు నెలకొనడంతో పాటు అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ఈ సమస్యపై మున్సిపల్ శానిటేషన్ అధికారులు వెంటనే స్పందించి, రోడ్డుపైకి మురుగు వదులుతున్న భవన యజమానిపై తగిన చర్యలు తీసుకోవాలని, వ్యర్థ జలాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## విద్యుత్ సమస్యలకు చెక్..!

**- ఎమ్మెల్యే చొరవతో 19 కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు**

**- అంబేద్కర్‌నగర్‌లో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ట్రాన్స్పార్మర్ తొలగింపు**



**చేవెళ్ల, జూలై 20 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు అంబేద్కర్‌నగర్ కాలనీలో ఏళ్లుగా ఇబ్బంది పెడుతున్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు వేగం పుంజుకున్నాయి. ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ప్రమాద భయం నెలకొన్న నేపథ్యంలో 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ ఎమ్మెల్యే కాలే యాదయ్య దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చొరవతో మున్సిపాలిటీ పరిధికి 19 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. వీటిలో ఇప్పటికే 10 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు పూర్తికాగా, మిగిలిన 9 ట్రాన్స్‌ఫార్మర్ల పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. "ప్రజల సమస్యల పరిష్కారమే నా తొలి ప్రాధాన్యం. విద్యుత్ సమస్యలు లేకుండా ప్రతి వార్డులో అవసరమైన చర్యలు చేపడతాం. ప్రజల భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు" అని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో కాలనీవాసుల సమస్య పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడిందన్నారు. సమస్యను వెంటనే గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్లు మంగలి కళ్యాణి యాదగిరి, కృష్ణా నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, మాజీవాడు సభ్యుడు మల్లారెడ్డి జంగన్నోళ్ల హరికృష్ణ చాకలి శ్రీనివాస్, నాయకులు మద్దెల చింటూ, అత్తెలి రవీందర్ రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, పొట్ట దయాకర్ సుశాంత్, లియాకత్, వడ్ల శ్రీనివాస్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# లెగసీ వ్యర్థాల తొలగింపునకు బియాండ్ రొటీన్

## ఎక్స్‌ట్రా అవర్ సర్వీస్' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

**శేరిలింగంపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి):** నగరంలోని లెగసీ వ్యర్థాలు, నిర్లక్ష్యంగా పేరుకుపోయిన చెత్తను వేగవంతంగా తొలగించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌డబ్ల్యూ లిమిటెడ్ సహకారంతో బియాండ్ రొటీన్ ఎక్స్‌ట్రా అవర్ సర్వీస్ పేరుతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ కార్యక్రమాన్ని సీఎంసీ అదనపు కమిషనర్ (పారిశుధ్యం) వేణుగోపాల్ రెడ్డి టిప్పర్ వాహనాలు,లోడింగ్ యంత్రాలను జెండా ఊపి ప్రారంభించారు.నిత్య పారిశుధ్య కార్యక్రమాలకు అదనంగా ప్రత్యేక సిబ్బంది,యంత్రాలను వినియోగించి,చాలా కాలంగా పేరుకుపోయిన లెగసీ వ్యర్థాలు,నిర్లక్ష్యంగా ఉన్న చెత్త కుప్పలు, రహదారుల పక్కన,ఖాళీ స్థలాల్లో పడేసిన వ్యర్థాలను తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.మొదటి దశలో కూకట్‌పల్లి జోన్ పరిధిలోని శ్రీలా పార్క్ ప్రైడ్ రోడ్ వద్ద లెగసీ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. గుర్తించిన లెగసీ వ్యర్థాల ప్రాంతాలను పూర్తిగా తొలగించేందుకు ఈ కార్యక్రమాన్ని దశలవారీగా అన్ని జోన్‌లకు విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి, అదనపు కమిషనర్ (పారిశుధ్యం) మాట్లాడుతూ... రహదారుల పక్కన,ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా ప్రజలు, వాణిజ్య సంస్థలు,వీధి వ్యాపారులు సహకరించాలని కోరారు. ఇంటి వద్దే వ్యర్థాలను తడి--పొడి వ్యర్థాలుగా వేరు చేసి,అధీకృత ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకే అందించాలని విజ్ఞప్తి చేశారు.అక్రమంగా చెత్త పారబోయడాన్ని అరికట్టేందుకు నిఘాను మరింత బలోపేతం చేయడంతో పాటు నో బిన్ నో ట్రేడ్ విధానాన్ని కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా చెత్త బుట్టలు ఏర్పాటు చేసి,శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,పారిశుధ్య సిబ్బంది, హైదరాబాద్




ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌డబ్ల్యూ లిమిటెడ్ ప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి, అదనపు కమిషనర్ (పారిశుధ్యం) మాట్లాడుతూ...పరిశుభ్రమైన సైబరాబాద్ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి పౌరుడు,ప్రతి వాణిజ్య సంస్థ వ్యర్థాలను మూలంలోనే వేరు చేసి అధీకృత వాహనాలకే అందించాలి.లెగసీ వ్యర్థాల తొలగింపుతో పాటు అక్రమంగా చెత్త పారబోయడంపై కూడా కార్పొరేషన్ కఠిన చర్యలు కొనసాగిస్తుంది.అని తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్టు ద్వారా ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బండి బుచ్చమయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించారు.ఈ విషయం గ్రామ బిఆర్ఎస్ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,మిషన్ భగీరథ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పల వెంకటేష్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పిస్తూ,వారికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.తదానంతరం ఆ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3వేల రూపాయలు బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు తలకొండపల్లి స్థానిక సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలితజోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోతుగంటి యాదయ్య,వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్,కనుక వెంకటయ్య, మల్లేశ్వరి జంగయ్య,రవికుమార్, రాములు,డా.తుమ్మ రమేష్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్‌నగర్ 290 మంది బాధితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది

## ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలి

## శాంతి యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరి విఠల్

**మొయినాబాద్ : జూలై 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 151లో ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న 290 మంది బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని శాంతి యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరి విఠల్ డిమాండ్ చేశారు. గత 25 రోజులుగా బాధితులు ఎండవానలను లెక్కచేయకుండా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన అధ్యక్షులు విట్టల్ మాట్లాడుతూ...పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎన్నో ఏళ్లుగా విజ్ఞప్తులు చేస్తున్నా ఇప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. దీక్షలో పాల్గొంటున్న మహిళలు, వృద్ధులు, యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హిమాయత్‌నగర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి అర్హులైన 290 మంది బాధితులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ సంఘం బాధితులకు అండగా ఉంటుందని, అవసరమైతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాంతి యువజన సంఘం నాయకులు, హిమాయత్‌నగర్ గ్రామ పెద్దలు, బాధిత



కుటుంబాల సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ గోడును వినిపించారు. పేదల న్యాయమైన హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని అధ్యక్షులు కుమ్మరి విట్టల్ స్పష్టం చేశారు,

# "రాజీవ్ వీకర్ సెక్షన్‌లో ఇంటింటి పర్యటన నిర్వహించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, జూలై 20 ప్రజా జ్యోతి** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి రాజీవ్ వీకర్ సెక్షన్ ప్రాంతంలో ఇంటింటి పర్యటన నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమంత్, రేణుక, అఫ్జల్, లడ్డూ, రెహ్మత్, ఆరిఫ్, అశోక్, అరుణ్, సాజిద్, యాదగిరి, జార్జ్ తదితరులతో కలిసి ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి కుటుంబం ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించిందా లేదా అనే విషయాన్ని నివాసితులతో మాట్లాడి ధృవీకరించారు. అదేవిధంగా, కొత్తగా ఓటు హక్కుకు అర్హత పొందిన యువతీ, యువకుల వివరాలను సేకరించి, అవసరమైన పత్రాలు సమర్పించి వారి పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఖచ్చితమైన ఎన్యుమరేషన్, సమగ్ర ఓటరు నమోదు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరువవుతాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరిస్తూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.ం

# పీఆర్సీ అమలు చేయకపోతే ఉద్యమమే

## పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి

## సెప్టెంబర్ 1లోగా హామీలు నెరవేర్చాలని ప్రభుత్వానికి పీఆర్టీయూటీఎస్ హెచ్చరిక

**చేవెళ్ల జూలై 20(ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 1లోగా రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీని అమలు చేసి, పెండింగ్ డీఏలను విడుదల చేయకపోతే ఉద్యమ బాట పట్టడం తప్పదని పీఆర్టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ చేవెళ్ల, జెడ్పీహెచ్ఎస్ మల్కాపూర్, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ చేవెళ్ల పాఠశాలలను ఆయన సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన హెల్త్ కార్డులను వెంటనే అమల్లోకి తీసుకువచ్చి అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో వాటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2003కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు హైకోర్టు ఉత్తర్వుల మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. ఎన్నికల హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా చర్యలు తీసుకోకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి ఉద్యోగులకు అన్ని ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కృషితో త్వరలో ఇన్‌సర్వీస్ టెట్ నిర్వహించనున్నందున ఉపాధ్యాయులు అందుకు సిద్ధంగా



ఉండాలని సూచించారు. అలాగే రేషనలైజేషన్‌కు సంబంధించిన జీవో నంబర్ 25ను సవరించి, బదిలీలు, రేషనలైజేషన్ ప్రక్రియను త్వరగా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు దయానందం, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాష్ట్ర బాధ్యులు అంజయ్య, బలరాం, జిల్లా బాధ్యులు వెంకటయ్య, బుచ్చిబాబు, మండల కార్యదర్శి శివకుమార్‌తో పాటు కుమార్, కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య, వెంకటేశం, బాలాజీ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

## కొడంగల్‌లో కలెక్టర్, ఎస్పీ ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 20( ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 21న వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల, హకీంపేట్ ప్రాంతాల్లో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం పరిశీలించనుండగా, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, , జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన మార్గం, హెలిప్యాడ్, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంతాలను సందర్శించి, సంబంధిత శాఖల అధికారులతో భద్రత, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ సీఎం పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైందని, ఎలాంటి లోపాలకు తావులేకుండా బందోబస్తు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి కార్యక్రమ ప్రాంగణాల వరకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, యాంటీ సాబోటాజ్ తనిఖీలు, యాక్సెస్ కంట్రోల్, బారికేడింగ్, పార్కింగ్ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, డీఎస్పీలు శ్రీనివాస్, జానయ్య, అంజయ్య, యాదయ్య, శ్రీనివాస్, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిగిలో సిపిఎస్ ఉద్యోగుల జనజాగరణ యాత్రకు ఘన స్వాగతం

## "పాత పెన్షనే మా హక్కు" నినాదాలతో భారీ బైక్ ర్యాలీ

## ఆగస్టు 23 'చలో హైదరాబాద్' సభను విజయవంతం చేయాలని పిలుపు

**పరిగి, జూలై 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్ సిపిఎస్ ఇయు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త జనజాగరణ యాత్ర సోమవారం పరిగి పట్టణానికి చేరుకోగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, పవన్, మల్లికార్జున్, చంద్రకాంత్లకు జిల్లా కమిటీ అధ్యక్షుడు పట్నం రాఘవేందర్, జిల్లా కోశాధికారి నరేందర్, విజయేందర్, అనిల్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొడంగల్ చౌరస్తా నుంచి నస్కాల్ చౌరస్తా వరకు "వి వాంట్ ఓపీఎస్", "పాత పెన్షనే మా హక్కు" అంటూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నస్కల్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించి సీపీఎస్ విధానంపై ఉద్యోగుల్లో అవగాహన కల్పించారు.

**..షేర్ మార్కెట్‌లో రూ.1,800 కోట్ల నష్టం:**




కల్వాల శ్రీకాంత్

సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం కారణంగా గత 22 ఏళ్లుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర సామాజిక అభద్రతను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 5 వేల మందికి పైగా ఉద్యోగులు పదవీ విరమణ చేసినప్పటికీ, చాలా మందికి రూ.5 వేల లోపు మాత్రమే పెన్షన్ అందుతోందని అన్నారు. ప్రభుత్వం చెల్లించే వాటా, ఉద్యోగుల జీతాల నుంచి కోత విధించే సొమ్మును పిఆర్ఏఎన్ ఖాతాల ద్వారా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులుగా మళ్లించడం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అనిశ్చితంగా మారిందన్నారు. ఇటీవల అంతర్జాతీయ యుద్ధాల ప్రభావంతో మార్కెట్లు కుదేలవడంతో రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగుల నిధులకు సంబంధించిన సుమారు రూ.1,800 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు.

**...ఎన్నికల హామీ అమలు చేయాలి**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. హిమాచల్ ప్రదేశ్‌తో పాటు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అమలు చేసిన విధంగానే తెలంగాణ లోనూ వెంటనే ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. రాష్ట్ర నాయకుడు మల్లికార్జున్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దయ్యే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**...ఆగస్టు 23న 'చలో హైదరాబాద్'**

రాష్ట్రంలోని సుమారు 2.6 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం ఆగస్టు 23న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, జిల్లా పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీట్ పత్రాల లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి..

**సోనం వాంగ్‌చుక్‌ను బలవంతంగా అదుపులోకి తీసుకోవడాన్ని ఖండిస్తూ**

**సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన**

**పరిగి, జూలై 20 (ప్రజాజ్యోతి):** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు చేపడుతున్న ఆందోళనలకు సంఘీభావంగా సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిగి పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీ దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిందని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల తరబడి కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతుంటే, కొందరి అక్రమ చర్యల వల్ల వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడటం దురదృష్టకరమని అన్నారు.

నీట్ లీకేజీ వ్యవహారంపై పారదర్శకంగా, సమగ్రంగా విచారణ జరిపి అసలు కుట్రదారులను, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయకుండా వారి ఆందోళనలను గౌరవించాలని కోరారు.

ఢిల్లీలో సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ (సీజేపి), విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలకు సంఘీభావం తెలియజేస్తూ, విద్యార్థుల న్యాయమైన పోరాటానికి దేశ ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా, ప్రముఖ పర్యావరణ కార్యకర్త సోనం వాంగ్‌చుక్‌ను బలవంతంగా అదుపులోకి తీసుకొని ఆసుపత్రికి తరలించడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని అన్నారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, ఆ హక్కులను హరించే చర్యలను ఖండిస్తున్నామని అన్నారు. ఆసుపత్రిలో కూడా దీక్ష కొనసాగిస్తున్న సోనం వాంగ్‌చుక్‌తో



పాటు ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం గౌరవించి వెంటనే చర్చలు జరపాలని కోరారు. జూలై 20న నిర్వహించనున్న "మార్చ్ టు పార్లమెంట్" కార్యక్రమానికి సంఘీభావం ప్రకటిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం నెలకొల్పాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి హబీబ్, లాలయ్య, మాణిక్యం, రాంచెంద్రయ్య, పెంటయ్య, బాలరాజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నవల్గా సర్వేనెంబర్ 257 లో జోరుగా ఎర్ర మట్టి తవ్వకాలు

- -అసైన్డ్ భూములతో పాటు రైతు పొలంలో అక్రమ తవ్వకాలు
- -లక్ష్మీనారాయణపూర్ టు మైల్వార్ హైవే రోడ్డుకు పనులకు
- -అసైన్డ్ భూమి గుట్టను తవ్వేస్తున్నారని స్థానికుల ఆరోపణలు
- -భారీగా గుంతలు ఏర్పడిన కన్నెత్తి చూడని అధికారులు
- -చర్యలు కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేసిన రైతు బాలకృష్ణ









**బషీరాబాద్ జులై 20 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని నావల్గా గ్రామం శివరిలో గల సర్వే నంబర్ 257లో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతున్నాయని రైతు బాలకృష్ణ ఆరోపించారు. లక్ష్మీనారాయణపూర్ టు మైల్వార్ హైవే రోడ్డు నిర్మాణ పనుల కోసం అసైన్డ్ భూముల్లోని గుట్టను తవడంతోపాటు నాభూమి నాలుగు ఎకరాలు పక్కనే ఉంది వోరం మొత్తం ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా ఎర్ర మట్టిని తరలిస్తున్నారని ఆయన తెలిపారు. నా పొలం మొత్తం మీదికి అయిపోయింది, పక్కన ఉన్న పొలం మొత్తం తవ్వేశారు యాది మరిస్తే గుంతల పడిపోతమని పేర్కొన్నారు భారీ యంత్రాలతో తవ్వకాలు నిర్వహించడం వలన అసైన్డ్ భూమి గుట్ట పూర్తిగా దెబ్బతినడంతో పాటు రైతు పొలంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి సాగుకు ఇబ్బందులు ఏర్పడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తవ్వకాల వల్ల ప్రభుత్వ భూములు తవ్వకొని ప్రభుత్వానికి ఎటువంటి డీడీలు కట్టకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత రెవెన్యూ, గనుల శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇట్టి విషయంపై రైతు బాలకృష్ణ సంబంధించిన సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేసి అక్రమ ఎర్రమట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని అసైన్డ్ భూములు రైతు భూములను పరీక్షించి జరిగిన నష్టం పై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ నిర్వహించి అక్రమ తవ్వకాలు అరికట్టాలని స్థానిక రైతులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇట్టి విషయంపై తహశీల్దార్ కి వివరణ అడగగా ఎర్రమట్టి తరలింపుకు మైన్స్ డిపార్ట్మెంట్ వారు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు.

# ఘనంగా కొనాయపల్లిలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన

**విగ్రహ ప్రతిష్టాపనకు కృషిచేసిన కౌన్సిలర్ సభ్యునిస్తారెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**శివాజీని ఆదర్శంగా తీసుకొనే జీవితంలో విజయాలు సాధిస్తున్న**

**ప్రతి యువకుడు శివాజీలా పనిచేయాలి**

**ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**





**మేడ్చల్, జూలై 20 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల సమయంలో కోనాయపల్లి గ్రామ యువకుకు ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ సద్ది నిషిత బుచ్చిరెడ్డి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నిర్మించారని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆమెను అభినందించారు. సోమవారం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని కొనాయపల్లిలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకుని పనిచేస్తున్నందువల్లే తాను ప్రతి విషయంలో విజయం సాధిస్తున్నానని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఎన్నికల సమయంలో కౌన్సిలర్ సద్ది నిషిత రెడ్డి యువతకు ఇచ్చిన హామీ మేరకు శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించినందుకు ఎమ్మెల్యే మల్లారెడ్డి కౌన్సిలర్ నిషిత రెడ్డిని అభినందించారు. హిందూ రాజ్య స్థాపనకు చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన కృషిని ఎమ్మెల్యే మల్లారెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా హిందూ బంధువులు, యువకులు జై భవాని జై శివాజీ అంటూ నినాదాలు నినాదాలు హోరెత్తించారు. కార్యక్రమంలో ఎల్లంపేట్ మున్సిపాలిటీ చైర్పర్సన్ లావుడియా శ్రీదేవి, వైస్ చైర్మన్ రజిత దేవేందర్, కౌన్సిలర్లు అర్చన, శారద, మహేశ్వరి, సద్ది సురేష్ రెడ్డి, భాస్కర్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోపానీ వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు భాగ్యరెడ్డి, రాజమల్లారెడ్డి, మండల అధ్యక్షుడు దయానంద యాదవ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్, కొనాయిపల్లి గ్రామ యువత, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# బీరప్పగడ్డ ఓట్ బీరప్పగడ్డలోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**జోనల్ కమిషనర్ రాధిక గుప్తకు వినతి పత్రం ఇచ్చిన బిజెపి యువ నాయకులు రాచకొండ శివకుమార్**

**ఉప్పల్,జులై20,(ప్రజాజ్యోతి):** ఓటర్ల హక్కుల కోసం జోనల్ కమిషనర్‌ను కలిసిన బీజేపీ యువ నాయకుడు రాచకొండ శివకుమార్,బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన వందలాది మంది ఓటర్లకు పోలింగ్ కేంద్రాలను ఉప్పల్ డివిజన్‌లోని ప్రజ్ఞాన్ స్కూల్ వద్ద కేటాయించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రానికి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, ఈ సమస్యను పరిష్కరించాలని బీజేపీ యువ నాయకుడు రాచకొండ శివకుమార్ జీహెచ్ఎంసీ ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీనగర్ కాలనీ బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోనే ఉన్నందున అక్కడి ఓటర్ల కోసం శ్రీనివాస హై స్కూల్‌లో కొత్త పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే బీరప్పగడ్డ డివిజన్‌కు చెందిన ప్రతి ఓటరు తన డివిజన్ పరిధిలోనే ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ బూత్‌లను పునర్వ్యవస్థీకరించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత. ప్రజల సమస్యల పరిష్కారమే మా రాజకీయ లక్ష్యం అని రాచకొండ శివకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోనే శ్రీకాంత్ , బీజేపీ సీనియర్ నాయకులు పిట్ల శ్రీనివాస్, కనుకుంట్ల కార్తీక్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం..

**మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్..**



**పరిగి, జూలై 20 (ప్రజాజ్యోతి):** స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు స్థానిక ఎంఈఓ అంజయ్య, సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ లతో కలిసి కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు , చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అంకిత సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కిట్స్ లు ఇవ్వడం చాలా సంతోషం అని, బ్యాగులు మ్యాట్లు చెప్పులు బాగున్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో భాగంగానే విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్నం భోజనం అందజేస్తుందని అదేవిధంగా విద్యార్థులకు బట్టలు, షూలతో పాటు పుస్తకాలు నోటుబుక్కులు ఇతర సామాగ్రిని కూడా అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను గుర్తించి విద్యకు ప్రోత్సాహంగా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్స్ ఇవ్వడం చాలా సంతోషమని అన్నారు ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ పవర్, పాఠశాల చైర్మన్ వీరమని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలయ్య, టిఆర్ఎస్ నాయకులు సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతారం గుట్టపైన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-17 సంవత్సరాల అనంతరం గ్రాండ్ సెల్రబ్రేషన్**



**తాండూరు జులై 20 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం అంతారం గ్రామ శివారులోని ఓ ఫామ్ హౌస్ తోటలో 2008-2009 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తాండూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల, పాఠశాలలో 2008-2009 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్య చదువుల కోసం వివిధ ప్రాంతాలకు వెల్లిన నాటి విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసిన అప్పటి విద్యార్థులలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా మరికొందరు వివిధ విభాగలలో స్థిర పడ్డట్లు చెప్పారు. తాండూరు మండలం అంతారం గుట్టపైన ఒకరికొకరు పలకరించుకొని సందడి చేశారు. పూర్వ విద్యార్థులలో శిరీష, అనురాధ, అంబమ్మ,జ్యోతి, సౌందర్య,వెంకటమ్మ, యాస్మిన్, రేణుక,వీరన్న, వెంకటేష్, ప్రవీణ్,రహిమాన్ హర్షిత్ వీరేష్, సతీష్,రామకృష్ణ,వినోద్,ఆశ,అనిత,తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం-- క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం



**కొడంగల్ జులై 20 ప్రజా జ్యోతి న్యూస్ :** అభివృద్ధి పనుల్లో జాప్యం, క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో కొడంగల్ మున్సిపాలిటీలో పనులు ముందుకు సాగడం లేదని మైనారిటీ నాయకులు వా.వీ.గౌసన్ ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ కుళాయి కనెక్షన్ ల కోసం కాంట్రాక్టర్ లు సీసి రోడ్లను తవ్వి పనుల్లో జాప్యం వహించడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలోలోని ఇందిరానగర్, శాంతినగర్, కార్గిల్ కాలనీల్లో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక గత రెండేళ్ల క్రితం నిర్మించిన సీసి రోడ్లను తవ్వి వదిలేయడంతో కురుస్తున్న తేలిక పాటి వర్షాలకే రోడ్లు చిత్తడిగా మారి అత్యవసర సమయాలు, రాత్రి వేళల్లో కాలనీల నుంచి ప్రజలు బయటకు రావాలంటే నరక యాతన పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా కొడంగల్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# ప్రైవేటు స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టీఎస్ఎస్ఓ వినతి



**తలకొండపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా,నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్న ప్రైవేటు పాఠశాలల స్కూల్ బస్సులపై తక్షణమే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లక్ష్మీనివాస్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు.మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా లక్ష్మీనివాస్ మాట్లాడుతూ....విద్యార్థుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేని బస్సులు,గడువు ముగిసిన పర్మిట్లు,సరైన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో విద్యార్థులను తరలించడం అత్యంత ప్రమాదకరమని మంత్రికి వివరించారు.విద్యార్థుల ప్రాణాల రక్షణ కోసం ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి,నిబంధనలు ఉల్లంఘించే స్కూల్ బస్సులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీఎస్ఎస్ఓ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి,ఫిట్‌నెస్,పర్మిట్,బీమా, డ్రైవర్ అర్హతలు మరియు భద్రతా ప్రమాణాలను సమగ్రంగా తనిఖీ చేయాలని ఆయన కోరారు.ఈ వినతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రోడ్డుపై వరి నాట్లు.. ప్రభుత్వ అధికారుల పనితీరుపై విమర్శల తూట్లు..!

అధ్వానంగా మారిన రోడ్డు



**మేడ్చల్, జూలై 20 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేసి ఆ ప్రాంతాన్ని పూర్తి అధ్వానంగా తయారు చేశానని మేడ్చల్ సర్కిల్ బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలోని మేడ్చల్ 297 డివిజన్‌లో ప్రధాన రహదారుల దుస్థితిని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం వినూత్నంగా రోడ్డుపై వరి నాట్లు వేసి ఆందోళన చేపట్టారు. రోడ్లపై ఏర్పడిన భారీ గుంతలు వర్షపు నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు దారిలో ప్రయాణిస్తేనే తహసిల్దార్, సబ్ రిజిస్టర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పోస్ట్ ఆఫీస్, జిల్లా రిజిస్ట్రార్, రైల్వే స్టేషన్, ఏసిపి సహా మరిన్ని కార్యాలయాలకు చేరుకోవచ్చని, అలాగే చుట్టుపక్కన ప్రాంతాలకు వెళ్లేందుకు ఇదే దారి గత్యంతరమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మేడ్చల్ వివేకానంద విగ్రహం నుంచి గ్రంథాలయం వెళ్లే రహదారిపై డ్రైనేజీ మూతలు పగిలిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. నెలల తరబడి సమస్య కొనసాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇదే మార్గంలో సంబంధిత కార్యాలయాలకు చెందిన అధికారుల సైతం ప్రతిరోజు ప్రయాణించాల్సి ఉంటుందని, ఇంతటి అద్వాన దుస్థితిలో ఉన్న రోడ్డు పరిస్థితి ఏ ప్రభుత్వ అధికారికి కూడా కనిపించట్లేదని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. వెంటనే రహదారులను మరమ్మతు చేయడంతో పాటు పాడైన డ్రైనేజీ మూతలను మార్చి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్, ఆకిటి నవీన్ రెడ్డి, సందీప్ గౌడ్, నాగరాజు, శంకర్ ముదిరాజు, పద్మ మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పార్టీలకు అతీతంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు: మోత్కుపల్లి సర్పంచ్ సంపూర్ణ రాములు

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన.. లబ్ధిదారులకు ప్రభుత్వ అండ



**మొయినాబాద్ :జూలై 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పెద్దింటి బాలయ్య, యాదమ్మ దంపతుల నూతన గృహ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సంపూర్ణ రాములు శంకుస్థాపన చేసి, ముగ్గు వేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపూర్ణ రాములు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం దశలవారీగా రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందని, ఈ పథకం ద్వారా వేలాది పేద కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని తెలిపారు. గత పదేళ్ల తర్వాత మళ్లీ పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ దివ్య, గ్రామ పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని సర్పంచ్ సంపూర్ణ రాములు స్పష్టం చేశారు.

# వెంకట్రావుపేట్‌లో స్వచ్ఛ జలం కోసం ప్రత్యేక చొరవ

జర్మన్ టెక్నాలజీతో వాటర్ ట్యాంక్ శుభ్రం



**తలకొండపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని వెంకట్రావుపేట్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం గ్రామ సర్పంచ్ ఇమ్మిడి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం వెంకట్రావుపేట్ గ్రామపంచాయతీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన తాగునీటి ట్యాంకును జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన దూర నియంత్రిత ఆటోమేటెడ్ వాటర్ ట్యాంక్ క్లీనింగ్ మిషన్ ద్వారా శుభ్రపరిచారు.మానవ ప్రమేయం లేకుండా,అత్యాధునిక పరికరాల సహాయంతో ట్యాంకు లోపల పేరుకుపోయిన బురద,నాచు మరియు ఇతర వ్యర్థాలను పూర్తిగా తొలగించారు.ఈ సందర్భంగా ప్రోత్సాహం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామ సర్పంచ్ ఇమ్మిడి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులను నివారించడానికి ఇలాంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించడం అవసరమని అన్నారు.రాబోయే రోజుల్లో మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఇదే తరహా ట్యాంక్ క్లీనింగ్ కార్యక్రమాలు చేపట్టే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆవురం విక్రమ్ రెడ్డి

మొయినాబాద్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బోలిగిద్ద సత్యనారాయణ నియామకం

నూతన నాయకత్వంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం





**మొయినాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ముర్తుజగూడ కౌన్సిలర్ ఆవురం విక్రమ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అలాగే మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోలుకట్ట మాజీ సర్పంచ్ బోలిగిద్ద సత్యనారాయణను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన అధ్యక్షులను ఘనంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవురం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తానని విక్రమ్ రెడ్డి తెలిపారు. కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోలిగిద్ద సత్యనారాయణ మాట్లాడుతూ.... మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. సీనియర్, యువ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేపడతామని సత్యనారాయణ చెప్పారు. ఈ నియామకాలతో మొయినాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. అనంతరం నూతన అధ్యక్షులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని నూతన అధ్యక్షులు స్పష్టం చేశారు.

# ప్రాణికోటి మనుగడకు వర్షమే జీవనాధారం

సర్పంచ్ మస్కు అనిత శరణం

వర్షాల కోసం ప్రత్యేక పూజలు.. వరద పాశ ప్రసాదం



**యాచారం, జూలై 20 (ప్రజాజ్యోతి):** ప్రాణికోటి మనుగడకు వర్షమే ప్రాణాధారమని సర్పంచ్ మస్కు అనిత శరణం అన్నారు. వర్షాకాలంలో వరుణుడు కరుణించకపోవడంతో వర్షాలు కురవాలని యాచారంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ దేవునికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడారు. సోమన్నగుట్ట వద్ద వరద పాశం ప్రసాదాన్ని బండలపై పోసి భక్తులు స్వీకరించారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే ప్రాణికోటి చిన్ని బొజ్జలన్నీ శ్రీరామరక్షగా ఉంటాయని వర్షం నీరే వ్యవసాయానికి ప్రధానమైన ఆధారమని సర్పంచ్ అన్నారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలకవర్గం మహిళలు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

ఈనెల 29 వరకు దరఖాస్తులకు అవకాశం

ఎస్ రవికుమార్



**బషీరాబాద్ జూలై 20 ప్రజా జ్యోతి** ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్ ప్రారంభమైనట్లు బషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలు పొందాలనుకునే అభ్యర్థులు ఈనెల 29వ తేదీన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గలవారు బషీరాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయుడు ఎస్ రవికుమార్ ను సంప్రదించవచ్చు అని తెలిపారు టెన్త్, ఇంటర్ ఫెయిల్ అయిన వారు అడ్మిషన్ కావచ్చు అని అన్నారు.పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్ 8328413321ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులు పిఆర్సి బకాయిలపై ఎమ్మెల్యే కు వినతి పత్రం



**బషీరాబాద్ జులై 20 ప్రజా జ్యోతి** రిటైర్డ్ ఉద్యోగులు పిఆర్సీ 2017 , 2021 బకాయిల విషయంపై తాండూర్ ఎమ్మెల్యే భయ్యాని మనోహర్ రెడ్డికి సోమవారం రోజు తాండూర్ క్యాంప్ ఆఫీస్ నందు రిటైర్డ్ అసోసియేషన్ తాండూర్ డిపో కార్యదర్శి అబ్దుల్ అక్బర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ వినతిపత్రం అందించడం జరిగింది. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే బయ్యాని మనోహర్ రెడ్డి తప్పకుండా అసెంబ్లీలో మాట్లాడి సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు ఎంకే రెడ్డి, పి వై రెడ్డి, సోమ్లా, జి వీరన్న, సయ్యద్, సంజీవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఎస్ఐఆర్ ఫారాలు..

మోమిన్‌పేటలో వేగవంతమైన ప్రత్యేక డ్రైవ్

వీధుల్లో తిరుగుతూ ప్రజలకు ఫారాల పంపిణీ చేసిన తహశీల్దార్ మునీరుద్దీన్, సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ -- గడువులోగా ఫారాలు సమర్పించాలని విజ్ఞప్తి



**మోమిన్ పేట్ జూలై 20 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో తహశీల్దార్ మునీరుద్దీన్, గ్రామ సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి ఫారాలను అందజేసి, వాటిని సక్రమంగా నింపి అవసరమైన పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోగా సమర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మునీరుద్దీన్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా స్పందించాలని కోరారు. గ్రామ సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంటి వద్దకే వెళ్లి ఫారాలను అందజేస్తున్నామని తెలిపారు. ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉన్నా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సహాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల నుంచి కూడా ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందజేయడాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గిర్దవర్ గోవర్ధన్, జీపీఓ వెంకట్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మల్లేష్ గౌడ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ కంచుకోటపై కాంగ్రెస్ కన్ను

**కరీంనగర్ :** తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ఇప్పుడు సరికొత్త, అత్యంత వ్యూహాత్మకమైన అంతర్గత పోరాటం సాగుతోంది. నిన్నటివరకు తిరుగులేని రాజకీయ శక్తులుగా, అజేయమైన కోటలుగా వెలిగిన బీఆర్ఎస్ టాప్ లీడర్ల సొంత నియోజకవర్గాలపై అధికార కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా కన్నేసింది. గులాబీ దళపతి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడ్డా సిరిసిల్ల, ట్రబుల్ షూటర్ హరీష్ రావు కంచుకోట సిద్దిపేట నియోజకవర్గాల్లో పొలిటికల్ హీట్ అమాంతం పెరిగింది. ప్రధాన నేతలను నేరుగా ఢీకొట్టడం కంటే, వారి రాజకీయ పునాదులను కదిలించేలా ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ వేస్తున్న అడుగులు క్షేత్రస్థాయి రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి.నిన్నటివరకు బీఆర్ఎస్ పార్టీకి వెన్నుముకగా నిలిచిన స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులను కాంగ్రెస్ స్థానిక నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు వ్యూహాత్మకంగా ఆకర్షిస్తున్నారు. ముఖ్యంగా గజ్వేల్ ? సిద్దిపేట సరిహద్దు ప్రాంతాల్లో ఈ సైలెంట్ ఆపరేషన్ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. టాప్ లీడర్లు హైదరాబాద్‌లోనే ఉంటూ అసెంబ్లీ లేదా మీడియా వేదికలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం హస్తం శ్రేణులు గ్రామాల్లోని కరడుగట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారు. గజ్వేల్ లాంటి ప్రాంతాల్లో క్యాంప్ ఆఫీసుల చుట్టూ జరుగుతున్న రాజకీయ ఘర్షణలు, నిరసనలు కేవలం పైకి కనిపిస్తున్న ఊహాగానాలు కావు, లోపల మాత్రం కాంగ్రెస్ తన పనిని నిశ్శబ్దంగా పూర్తి చేస్తోంది. పదేళ్ల కాలంలో గ్రామాల్లో పనులు చేసి బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మాజీ సర్పంచులు, నిధుల కొరతతో సతమతమవుతున్న ప్రజాప్రతినిధుల బలహీనతలను కాంగ్రెస్ పార్టీ క్యాష్ చేసుకుంటోంది. వారికి అధికార పార్టీ అండగా ఉంటుందనే భరోసా ఇస్తూనే, మూడు రకాల ఆకర్షణీయమైన వ్యూహాలను అమలు చేస్తోంది. త్వరలో రాబోయే నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని లేదంటే స్థానిక నిధుల కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇస్తామని హామీలు ఇస్తోంది. దారికి రాకపోతే అధికార బలంతో స్థానిక పనులకు బ్రేకులు వేయడం లేదా సహకరించడం ద్వారా ఒత్తిడి పెంచుతోంది. బీఆర్ఎస్ అధిష్టానానికి, స్థానిక లీడర్లకు మధ్య గ్యాప్ పెంచేందుకు ప్రయత్నిస్తోంది. మీరు ప్రతిపక్ష పార్టీలో ఉంటే మీకు లాభం ఉండదని, అధికార పార్టీలోకి వస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యమనే ప్రచారాన్ని క్యాడర్‌లోకి బలంగా తీసుకెళ్తున్నారు. దీనివల్ల నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ఇంకా బలంగానే కనిపిస్తున్నా, లోపలి గ్రామాల్లో మాత్రం గులాబీ కోటల పునాదులు నెమ్మదిగా బలహీనపడుతున్నాయి.అయితే, ఈ ఆపరేషన్ కాంగ్రెస్‌కు అంత సులభంగా ఏకపక్షంగా సాగడం లేదు. సిద్దిపేట, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో హరీష్ రావు లాంటి సీనియర్ నేతలు రంగంలోకి దిగి డ్యామేజ్ కంట్రోల్ చర్యలు చేపట్టారు. అలకపాన్పు ఎక్కిన కార్యకర్తలను బుజ్జగించేందుకు, పార్టీ మారిన వారిని తిరిగి సొంత గూటికి చేర్చుకునేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల వైఫల్యాలను, స్థానిక సంస్థల ఎన్నికల జాప్యాన్ని ఎండగడుతూ రివర్స్ అటాక్ చేస్తున్నారు. అయినప్పటికీ, అధికార పార్టీ విసిరిన వ్యూహాత్మక వలయం వల్ల ద్వితీయ శ్రేణి నాయకత్వంలో కొంత అయోమయం స్పష్టంగా కనిపిస్తోంది. కంచుకోటలుగా భావించే ఈ మూడు నియోజకవర్గాల్లో క్యాడర్ గనుక చెల్లాచెదురైతే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అది బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.గులాబీ నేతలకు హస్తం పార్టీ వేస్తున్న ఈ గాలం కేవలం తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం లేదా కేవలం స్థానిక లీడర్లను మార్చడం కోసం మాత్రమే కాదు. దీని వెనుక పెద్ద స్కెచ్ ఉంది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను రాష్ట్రస్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టకుండా, వారి వారి సొంత నియోజకవర్గాల రక్షణలోనే నిరంతరం బిజీగా ఉంచాలనేది కాంగ్రెస్ మార్క్ హైలెవల్ పొలిటికల్ స్ట్రాటజీ. తద్వారా రాష్ట్రస్థాయిలో ప్రభుత్వంపై వారి దూకుడును తగ్గించవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మైండ్ గేమ్‌లో అధికార కాంగ్రెస్ ఎంతవరకు సఫలమవుతుంది, గులాబీ త్రయం తమ కంచుకోటలను ఎలా కాపాడుకుంటుంది అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## అధిష్టానం ఎంట్రీతో
## ఈటెల, బండి మధ్య గ్యాప్ తగ్గినట్టేనా

**హైదరాబాద్ :** తెలంగాణ భారతీయ జనతా పార్టీలో గత కొంతకాలంగా సాగుతున్న అంతర్గత విభేదాలకు చెక్ పెట్టేందుకు అధిష్టానం ప్రయత్నాలు షురూ చేసింది. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్న ఢిల్లీ పెద్దలు, ఇక్కడి కీలక నేతల మధ్య ఉన్న కోల్డ్ వార్‌ను ముగించడానికి నేరుగా రంగంలోకి దిగారు. ఇందులో భాగంగానే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, ఎమ్మెల్యే అభయ్ పాటిల్ ఆధ్వర్యంలో బుజ్జగింపుల పర్వం ఊపందుకుంది. రాష్ట్ర బీజేపీలో అత్యంత కీలక నేతలుగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చేందుకు హైకమాండ్ గట్టి ప్రయత్నాలే చేస్తోందిఈ వివాదాన్ని వీలైనంత త్వరగా సమసిపోయేలా చూడాలనే పట్టుదలతో అధిష్టానం ఉంది. ఇందులో భాగంగానే శుక్రవారం రాత్రి ఈటల రాజేందర్ నివాసానికి వెళ్లిన అభయ్ పాటిల్, రాత్రి పొద్దుపోయే వరకు ఆయనతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. పార్టీ అంతర్గత పరిణామాలు, విభేదాలకు గల కారణాలపై ఆయనతో ఆరా తీశారు. అనంతరం బండి సంజయ్‌తో కూడా అభయ్ పాటిల్ భేటీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.ఈ క్రమంలోనే ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ నివాసంలో ఒక కీలకమైన భేటీ జరగనుంది. ఈ మీటింగ్‌కు ఈటల రాజేందర్, బండి సంజయ్ ఇద్దరూ హాజరుకానుండటం విశేషం. అధిష్టానం దూతలుగా వచ్చిన సునీల్ బన్సల్, అభయ్ పాటిల్ సమక్షంలో ఈ ఇద్దరు నేతలను ఒకే వేదికపైకి తెచ్చి, వారి మధ్య ఉన్న మనస్పర్థలను తొలగించడానికి లక్ష్మణ్ నివాసం వేదిక కాబోతోంది.కొంతకాలంగా ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య సఖ్యత లోపించిన విషయం బహిరంగ రహస్యమే. ఒకరిపై మరొకరు పరోక్షంగా పలుమార్లు విమర్శలు, ఆరోపణలు గుప్పించుకున్నారు. ఈ ఇద్దరు నేతల మధ్య ఉన్న గ్యాప్ చూసి వారి అనుచరులు, అభిమానులు మరింత రెచ్చిపోయారు. పలు సందర్భాల్లో పరస్పర వ్యతిరేక పోస్టర్లు, ఫ్లెక్సీలు కూడా వెలిశాయి. ఈ అంతర్గత విభేదాలు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను తీవ్ర గందరగోళానికి గురిచేశాయి. ఈ ప్రభావం పార్టీ బలోపేతంపై పడుతుండటంతో ఢిల్లీ పెద్దలు అలర్ట్ అయ్యారు.ఇటీవల తెలంగాణలో పర్యటించిన జాతీయ నేతలు నితిన్ నబీన్, జేపీ నడ్డా సైతం రాష్ట్ర నేతలకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టి, పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని కరాఖండిగా చెప్పారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో మార్పు రాకపోవడంతో, ఇప్పుడు నేరుగా హైకమాండ్ రాయబారాన్ని పంపింది. తెలంగాణలో అధికారమే పరమావధిగా భావిస్తున్న బీజేపీకి ఈ ఇద్దరు నేతలూ అత్యంత అవసరం. బండి సంజయ్ మాస్ లీడర్‌షిప్, కేడర్‌లో ఉన్న ఫాలోయింగ్ పార్టీకి ఎంత ప్లస్సో.. ఈటల రాజేందర్ రాజకీయ అనుభవం, వ్యూహాలు అంతే ముఖ్యం. వీరిలో ఏ ఒక్కరిని వదులుకోవడానికి లేదా దూరం పెట్టడానికి అధిష్టానం సిద్ధంగా లేదు. ఇద్దరి బలాలు కలిస్తేనే తెలంగాణలో అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని ఢిల్లీ పెద్దలు బలంగా నమ్ముతున్నారు.అధిష్టానం నేరుగా రంగంలోకి దిగడం, ఇవాళ ఎంపీ లక్ష్మణ్ నివాసంలో ఇద్దరు కీలక నేతలు ముఖాముఖి కూర్చోనుండటంతో ఈ భేటీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ చర్చల తర్వాతైనా ఇద్దరు నేతలు తమ పంతాలను వీడి, పార్టీ కోసం కలిసి నడుస్తారని సాధారణ కార్యకర్తలు, క్యాడర్ ఆశగా ఎదురుచూస్తున్నారు. మరి ఢిల్లీ పెద్దల బుజ్జగింపులు ఎంతవరకు పారుతాయో, టీ బీజేపీలో ఈ అంతర్గత సంక్షోభానికి తెరపడుతుందో లేదో చూడాలి.

## క్రెడిట్ కోసం కమలం...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలోపేతం కావడానికి ప్రయత్నాలు ఎన్నికలకు మూడేళ్ల ముందు ప్రారంభించినట్లు కనిపిస్తుంది. ఇప్పటి వరకూ కొంత ఆలోచన చేస్తూ.. తన పార్టీ కార్యక్రమాలకే పరిమితమవుతున్న నేతలు ఇకపై రాష్ట్రాభివృద్ధిలో తమ పాత్రపైనా జనంలో చైతన్యం తెచ్చేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించిందని అనుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇటీవల బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ నేతృత్వంలో పోలవరం పర్యటనకు బయలుదేరి వెళ్లారరు. పోలవరం ప్రాజెక్టు పూర్తవుతున్న దశలో జాతీయ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చింది కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపీ అన్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. అందుకే తాజాగా జరిగిన పార్టీ సమావేశంలోనూ బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ కీలక వ్యాఖ్యలు రాజకీయంగా హాట్ టాపిక్ అయ్యాయి. పోలవరంపై క్రెడిట్ తీసుకోవడంలో విఫలమయ్యామని మాధవ్ అన్నారు. అమరావతికి నిధులు, సీమకు ప్రాజెక్టులు ఇచ్చినా చెప్పుకోలేకపోయామని అనడం వారు ఇకపై కేంద్ర నిధుల ప్రస్తావన పదే పదే ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి ప్రయత్నం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రజల ముందు తలెత్తుకుని చెప్పుకోవాల్సిన నేతలు, ఇన్నాళ్లూ మౌనంగా ఉండటం వల్ల నష్టపోయామని బీజేపీ రాష్ట్ర నేతలు గుర్తించారు. కూటమిలో ఉంటూనే రాష్ట్రాభివృద్ధిలో తమ పాత్రను తెలియ చేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే గెలిచే శక్తి ఉండాలి . సీట్లు అడగడం ముఖ్యం కాదు గెలవగలమన్న

## జీహెచ్ఎంసీ ఎన్నికలు తాత్కాలికంగా నిలిపివేయండి

తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు




**ఉప్పల్,జూలై20,(ప్రజాజ్యోతి):** వార్డుల సరిహద్దులను తిరిగి నిర్ధారించే వరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరిన పిటిషనర్లు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్) చట్టవిరుద్ధంగా జరిగిందని హైకోర్టులో పిటిషన్ దాఖలు,1996 జీవో నంబర్ 570లోని రూల్ నంబర్ 5 ప్రకారం డీలిమిటేషన్ జనాభా లెక్కల ఆధారంగా చేయాలని, ఆ నిబంధనను ఉల్లంఘించారని పిటిషన్, అదేవిధంగా 2019లో వచ్చిన తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్‌లోని సెక్షన్ 6ను కూడా ఉల్లంఘించారని కోర్టుకు తెలిపిన పిటిషనర్లు, ప్రభుత్వం, పిటిషనర్ల తరపు వాదనలు విని విచారణను వాయిదా వేసిన హైకోర్టు

## వారాహి మాత సేవలో పూడూరి జితేందర్ రెడ్డి

జన్మదిన సందర్భంగా కాలభైరవ ఆశీస్సులు

వారాహి మాత సాయంకాల పూజలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు







**ఉప్పల్,జూలై20,(ప్రజాజ్యోతి):** శ్రీ వారాహి గుప్త నవరాత్రి మహోత్సవాలు ఆరవ రోజు ముగింపు సందర్భంగా అమ్మవారిని నిర్వహించిన కుమార్తెల అనంతరము మహాకాంకాళి హారతి అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును ఈ సందర్భంగా పూడూరి జితేందర్ రెడ్డి తన జన్మదిన పురస్కరించుకొని కాలభైరవ ఆలయంలో ఏర్పాటు చేసిన వారహీమాత పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం వారహీమాత సేవలో పాల్గొన్న భక్తులకు అల్పహారవిందుడు ఏర్పాటు చేసి అందరి దీవెనలు పొందారు ఆలయ కమిటీ జన్మదిన సందర్భంగా గూడూరు జితేందర్ రెడ్డి కి శాలువాతో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు

## గులాబీ గ్రాఫ్ పెరిగినట్టేనా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ క్రమంగా తెలంగాణ లో పుంజుకుంటుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే బీఆర్ఎస్ ఎఫెన్స్ లో వెళుతుంది. రేవంత్ ప్రభుత్వంపై విరుచుకుపడుతుంది. అవినీతి ఆరోపణలతో హామీలు అమలు చేయకపోవడంపై నిలదీస్తుంది. వర్గాల వారీగా విభజించుకుని వారిని సమీకరించడంలో కొంత గులాబీ పార్టీ సక్సెస్ అయినట్లు కనిపిస్తుంది. ప్రధానంగా రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని కారు పార్టీ హస్తానికి గురిపెట్టింది. దీంతో బీఆర్ఎస్ క్రమంగా బలం పెంచకుంటుందన్న వార్తలు అధికార పార్టీలో కలవరం రేపుతున్నాయి. ఈ విషయాన్ని సొంత పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి చెప్పారు. బీఆర్ఎస్ బలం పుంజుకుంటుందని చెప్పిన ఆమె తర్వాత మాట మార్చినప్పటికీ మీడియాలో అన్న వార్తలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రేణుక అన్నారని కాదు కానీ.. ప్రతి ఒక్క కాంగ్రెస్ నేత మనసులో కూడా ఇదే అభిప్రాయం ఉన్నట్లు కనపడుతుంది. కేసీఆర్ బయటకు రాకపోయినా.. ఆయనపై చేసే వ్యక్తిగత విమర్శలు కూడా ఆ పార్టీకి సానుభూతిని తెచ్చి పెడుతున్నాయంటున్నారు. దీంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై వరసగా బీఆర్ఎస్ సమావేశాలను నిర్వహిస్తూ ప్రజలను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తుంది. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులు జనంలోకి వెళుతున్నారు. వారి పర్యటనలకు కూడా మంచి స్పందన లభిస్తుంది. ఇచ్చిన హామీలను కొన్నింటిని అమలు చేసినా, అమలు చేయని వాటిని ఫోకస్ చేయడంతో పాటు ఎరువులు కొరత, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, కరువు ఇలాంటి విషయాలన్నీ తమకు అనుకూలంగా మలచుకోవడంలో బీఆర్ఎస్ సక్సెస్ అయిందనే చెప్పాలి. నిన్న జరిగిన యువ సంగ్రామ సదస్సు కూడా విజయవంతం కావడంతో పాటు కేటీఆర్ తాము అధికారంలో ఉన్నప్పుడు తప్పులు జరిగాయని, వాటిని సరిదిద్దుకుంటామని హుందాగా వ్యవహరించడం కూడా ఒకింత జనానికి చేరువ చేసిందనే చెప్పాలి. మొత్తం మీద కాంగ్రెస్ అప్రతమత్తం కాకుంటే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం అంత సులువు కాదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి

## చామకూర దారెటు..

**హైదరాబాద్ :** తెలుగు నేల రాజకీయాల్లో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వ్యవహారం ఎప్పటికప్పుడు హాట్ కేక్ మాదిరిగానే ఉంటోంది. ఏ పార్టీలో ఉన్నా తనదైన మార్కు రాజకీయం, తనదైన మార్కు వ్యవహారంతో మల్లారెడ్డి నిత్యం వార్తల్లోనే ఉంటారు. ప్రస్తుతం బీఆర్ఎస్ లో కొనసాగుతున్న మల్లారెడ్డి? ఆ పార్టీని వీడతారంటూ చాన్నాళ్లుగా వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. అయితే ఎప్పటికప్పుడు ఆ వాదనలను కొట్టిపారేస్తున్న సీనియర్ నేత? మళ్లీ అవే వార్తలకు బలం చేకూర్చేలా వ్యవహారం నడుపుతూ నిజంగానే వార్తల్లో నేతగా నిలుస్తున్నారు. తాజాగా మల్లారెడ్డికి చెందిన ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూస్తుంటే? ఇక మల్లారెడ్డి బీఆర్ఎస్ కు వీడ్కోలు పలికినట్టేనన్న వాదనలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.తెలంగాణ రాజకీయాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ఈ వీడియోలో మల్లారెడ్డి అసలు నోరు మెదపనే లేదు. ఈ వీడియోలో కాంగ్రెస్ పార్టీ కీలక నేత, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్నారు. తన ప్రసంగంలో ఆయన బీఆర్ఎస్ అదినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుపై ఓ రేంజిలో విమర్శలు గుప్పిస్తున్నారు. కేసీఆర్ పై ఆ రేంజిలో రేవంత్ విమర్శలు గుప్పిస్తూ ఉంటే?ఆయనకు వెనుక?ఆయనకు దాదాపుగా ఆనుకుని కూర్చుని ఉన్న మల్లారెడ్డి? తన ముఖంలో ఏ భావమూ కనిపించనీయకుండా అలా కూర్చుండి కనిపిస్తున్నారు..కేసీఆర్ బీఆర్ఎస్ అధినేతనే కదా.

## చేవెళ్ల కాంగ్రెస్‌లో కొత్త టీం..!

మున్సిపల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్.. మండల అధ్యక్షుడిగా గిరిధర్ రెడ్డి



**చేవెళ్ల, జూలై 20 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, మూడు మున్సిపాలిటీలకు కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షులను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ క్రమంలో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పల్గుట్ట వార్డుకు చెందిన శ్రీనివాస్ గౌడ్‌ను చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించారు. అలాగే చేవెళ్ల మండలం రేగడి ఘనపూర్ గ్రామానికి చెందిన గిరిధర్ రెడ్డికి చేవెళ్ల మండల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గౌడ్, గిరిధర్ రెడ్డి పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వారి నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి,జూలై 20 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బండి బిక్షమయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కన్నుమూశారు.విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.4వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని,ధైర్యంగా ఉండాలని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అవంచ నర్సింహ రెడ్డి,బొల్ల యాదగిరి,పోతుగంటి గణేష్, మీసేవ మల్లేష్,కటిక వెంకటేష్, కట్టుమల పురుషోత్తం,పోతుగంటి సురేష్, చలిచీమల సుదర్శన్,కిరణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## ఇంకుడు గుంతలతో మురుగు నీటి నివారణ

సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభం



**యాచారం, జులై 20 (ప్రజాజ్యోతి):** ఊరి చివరన, బహిరంగ ప్రదేశాల్లో నిర్మించే ఇంకుడు గుంతలతో చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలు, మురుగునీటి నివారణకు ఇంకుడు గుంతలు దోహదకారిగా ఉంటాయని మేడిపల్లి నక్కర్త సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ (ఎస్బిఎం) నిధులతో మంజూరైన రెండు ఇంకుడు గుంతల నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాల మట్టం పెరగడంతోపాటు పరిశుభ్రతను పెంపొందించేలా దోహదపడతాయన్నారు. వర్షం నీరు వృధా కాకుండా భూమి లోపలికి ఇంకేలా ఇంకుడు గుంతలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత పాల్గొన్నారు.

## చిలకనగర్ డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి



**ఉప్పల్,జులై20,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ను కలిసి నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా చిలకనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్, అభయాంజనేయ స్వామి గుట్ట, మైసమ్మ గుడి ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు, డ్రైనేజీ నీటి అవుట్‌లెట్ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే చిలకనగర్ చౌరస్తాలోని హనుమాన్ ఆలయం నుంచి మైసమ్మ గుడి వరకు రోడ్డు పనులకు ఇప్పటికే ఆమోదం లభించినప్పటికీ, మధ్య వరకు మాత్రమే రోడ్డు వేసి మిగిలిన భాగాన్ని తవ్వి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు త్వరలో బోనాల పండుగ నేపథ్యంలో పోచమ్మ, మైసమ్మ ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, రహదారి పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు వినతిపత్రం అందజేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిలుకానగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఈరెల్లి రవీందర్ రెడ్డి చేర్యాల శ్రీనివాస్ గడ్డం పాపిరెడ్డి పాల్గొన్నారు